THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102068 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా పంపబడదు

సంపుటి: 19 సంచిక: 87 ** హైదరాబాదు, గురువారం 7-4-1966 ** 4 పేజీలు 7 పైసలు

ఏరిండియా నావిగేటర్ల సమ్మెవిరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

గడచిన 19 దినాలుగా సమ్మెచేస్తున్న ఏరిండియా నావిగేటర్లు తక్షణమే డ్యూటీల్లో చేరడానికి నిర్ణయించారు. మధ్యవర్తిత్వాన్ని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నిర్వహించారు. తీర్పులోనుండే లోటుపాట్లను పరస్పర సంప్రదింపుల ద్వారా తీర్చుకోవచ్చునని రవాణామంత్రి పూర్వస్థితి కొనసాగించడగలదని ప్రధాని ఇచ్చిన హామీలదృష్ట్యా సమ్మెవిరమించడమైనట్లు ప్రకటన వెల్వడింది.

బస్తర్ అల్లర్లకు మాజీపాలకుడే బాధ్యుడని శ్రీ నందా

అతి క్లిష్టంగా ఉన్న అనంతపురం జిల్లా ఆహార పరిస్థితి

హైదరాబాద్, ఏప్రిల్ 6

అనంతపురంజిల్లాలో ప్రజలకు సరఫరా చేయడానికి తాడేపల్లిగూడెము ప్రాంతము నుండి లభించిన బియ్యపు నూకలకాంబిల్ లు దాదాపు పన్నెండు ఈమధ్య ఈజిల్లాపర్యటనకువెళ్ళిన ప్రతికలవారికి అనంతపురంజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ చిదంబర్ రెడ్డి ఎం ఎల్ -ఏ- చూపారు. ఈ బియ్యపు నూక అవగింజకన్నా అతి సన్నముగా ఉండి అంతా రాళ్ళు, రాళ్ళపొడి, మట్టి పెడ్డలు మొదలగు చెత్తతో కూడుకొని మానవఉపయోగానికి అర్హంకాకుండా ఉన్నది. ఇలాటివన్నీ ఈజిల్లావీధులలో గంజిచేసుకొని తాగడానికై సరఫరా చేయబడే ఈ నూకల ఖరీదు కిలో 75 పైసలు.

రాష్ట్రప్రభుత్వం పల్చని గోదావరి జిల్లానుండి ఈ బియ్యపు నూకలను కొనమనింది. అనంతపురం జిల్లా సహకారశాఖ అధికారిని ఒకరిని పల్చని గోదావరిజిల్లా సప్లయి ఆఫీసరు వద్దకు పంపగా అతను ధాన్యం కొనుగోలు అధికారివద్దకుపంపారు. అతనుబియ్యం నూకలమిల్లు రైస్‌మిల్లర్ల వద్దకు ఈ అధికారిని తీసుకొని వెళ్ళగా నూకల కంట్రోలు ధర క్వింటల్ రు 84 అని ఇతడు తాము రు. 48 క్వింటలుకు అమ్ముగలమని తెలిపారు. క్వింటలు అంటే నూరు కిలోలు కాదు. 75 కిలోలు మాత్రమే ఒకబేళ్ళ కంట్రోలు ధరకే బియ్యం నూకలను అమ్ముమంటే తమ వద్ద నిల్వలులేవని చెప్పుతానువ్వారు ఈ సమాచారాన్ని జిల్లా సప్లయి అధికారికి తెలుపగా తమ బాధ తమ దౌర్భాగ్యస్థలాన్ని చూడడంవరకేనని మిగతా వ్యవహారాన్ని చూచే బాధ్యత తమది కాదన్నారట ఈసమాచారాన్ని అనంతపురం కలెక్టరుకు చెబితేంచగా ఆతను పల్చకు గోదావరి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తిరిగి బియ్యంనూకలు కొనుగోలుకయి ప్రయత్నమన్నారు. ఈతడవ తాడేపల్లిగూడెమునకు వెళ్ళిన అధికారి 82 మిల్లులను తిరిగినా ఎచ్చటా ఐదారు క్వింటల్‌కన్నా తమవద్ద ఎక్కువ నిలువలేవని చెప్పారు. చివరకు వెళ్ళిన అధికారి రిక్తహస్తాలతోనే బియ్యము నూకలు కొనక తిరిగి రావలసివచ్చింది. ఈజిల్లాలో ప్రజలకు కొన్నలు, రాగులు మొదలగు కాయధాన్యాలు దొరకడం లేదు. ఇక్కడ మార్కెట్‌లో రాగుల ధర కిలోలు రు. 54 నుండి రు 60 వరకు ఉండగా ప్రభుత్వం నిర్ణయించిన కంట్రోలు ధర రు. 68. ప్రభుత్వం వద్ద ఎక్కువ ధరపెట్టి రాగులు కొనేవారు ఉండరు కావున కొనేవాళ్లులేక నిల్వలు మిగిలి పోతున్నాయని అధికార్లు పైకి సమాచారం పంపుతారు.

ఈ సమాచారాన్నంతా శ్రీ చిదంబరరెడ్డి ప్రతికలవారికి తెలిపారు.

ఏప్రిల్ నెలకై ప్రభుత్వం 800 టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తానన్నది కాని 3500 టన్నులేకావచ్చింది. ఇదేవిధంగా ఈనెలకు వెయ్యి టన్నుల గోధుమ ఇస్తానని ఐదువందలటన్నులనే సరఫరా చేసింది ఇప్పుడే పరిస్థితి ఇంతగ ముగాఉంటే రానున్న మూడు నాలుగు నెలల పరిస్థితి ఇంకా విషమముగా ఉండగలదు.

అనంతపురం జిల్లా కేంద్రమే వరి అంతా నీరు లేక మాడిపోతున్నది.

రాబీ పంటకాలపు కాయధాన్యాలు

రవాణా పంపిణీల విషయమై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాబీ పంటకాలములో దిగుబడి అయ్యే గోధుమ ముతక ధాన్యాలు, పప్పు దినుసులు. వీటి రవాణా పంపిణీ విషయాలపై ప్రభుత్వము త్వరలోనే ఒక నిర్ణయము చేయగలదని ఆహార ధాన్యాల విధాన పరిశీలక సంఘము తుదినివేదిక అందేవరకూ వేచి ఉండదని కేంద్ర ఆహార, వ్యవసాయ, సమాజవికాస, సహకార శాఖామంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ యీ మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘము సమావేశములో ప్రసంగిస్తూ తెలియ చేశారు.

దేశములో ఆహార పరిస్థితి, వ్యవసాయ రంగము, సమాజవికాస కార్యక్రమాలు వీటికి సంబంధించిన అనేక అంశాలపై యీ సమావేశములో చర్చ జరిగింది. ఆహార మండలాల ఏర్పాటును సమర్థిస్తూనే, అవి సరింత సమర్థముగా పనిచేయడానికి కొందరు సభ్యులు సూచనలు చేశారు. చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు ఆహార ధాన్యాల విధాన పరిశీలక సంఘము నియామకమునట్ల హర్షము వ్యక్త పరిచారు.

ఆహార మండలాలను రద్దు చేయాలన్న కొందరు సభ్యుల సూచనను గురించి ప్రస్తావించి. యీ అంశాన్ని కూడా పై సంఘం పరిశీలించగలదని, అసంఘం చేయగల సిఫార్సులదృష్ట్యా, ప్రభుత్వము నిర్ణయము చేస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆహార ధాన్యాలను బాలివంతగా నిలవచేస్తేనే తప్ప ఆహార ధాన్యాల రవాణాపై నిర్బంధాలను రద్దుచేయడము సాధ్యపడదని ఆయన అన్నారు

ఆహార మండలాలు రద్దుకావచ్చునని అప్పుడు తమవద్ద నిలువవున్న ధాన్యాలను విడుదలచేసి, హెచ్చు లాభాలు చేసుకోవచ్చునని పైవేటు వ్యాపారులు ప్రచారముచేస్తున్నట్లు ఉన్నదని అంటూ, ప్రభుత్వం జట్టి పరిస్థితి నిరానివ్వదని, పైవేటు వ్యాపారుల వద్దనుంచి ఎంతమొత్తం ధాన్యమైనా ప్రస్తుతధరలకు ఖరీదుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగాఉందని మంత్రిఅన్నారు.

వివిధ ప్రాంతాలలో వున్న "లెవి" ధర్నిగురించి ప్రస్తావిస్తూ, మిగులు రాష్ట్రాలలో హెచ్చుగాఆహారధాన్యాలు సేకరించి, లోటు రాష్ట్రాలకు హెచ్చుగా వాటిసరఫరాచేయడానికి ఆ పద్ధతి ఉద్దేశ్య పరిచినదని ఆయన అన్నారు

ఆహార ధాన్యాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ముడిపదార్థాల ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధిని సాధించి, దిగుమతులను తగ్గించేలక్ష్యం 1970-71 నాటికి 12 స్థానర కోట్ల మెట్రిక్‌టన్నుల ఆహారధాన్యాలు, ఒకకోటి 85 లక్షటన్నుల పత్తి, రెండు కోటి పదులక్షల మెట్రిక్ టన్నుల మామిడిగింజలూ 86 లక్షల బేళ్ళపత్తిని ఉత్పత్తిచేయాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ లక్ష్యం నిర్దేశించుకుందని కూడా యీ సమావేశములో చెప్పడించ జరిగింది.

మధ్యప్రదేశ్‌లో కేంద్రం జోక్యంచేసుకో జాలదని పత్రికలకు జవాబు

జలియన్‌వాలాబాగ్ ఉదంతాన్ని పోలిన పరిస్థితులేర్పడినట్లు ప్రతిపక్షాల ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఉద్రిక్త పరిస్థితుల్లోవున్న బస్తర్‌లో కేంద్రం జోక్యంచేసుకోవాలన్న ప్రతిపక్షాలవాదం నేడు రాజ్యసభలో చివరకు నిష్ప్రయోజనమైనది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం నియమించిన బస్తర్ దర్యాప్తు సంఘాన్ని పునర్‌వ్యవస్థీకరించాలనే డిమాండ్‌ను హోంశాఖ మంత్రి శ్రీ నందా నిరాకరించారు.

కాని బస్తర్‌ను పార్లమెంటు ప్రతినిధివర్గం ఒకటి సందర్శించాలనే ప్రతిపాదనను శ్రీనందా దాదాపు అంగీకరించారుకూడా.

బస్తర్‌లో జరిగిన సంఘటనలవలయి పార్లమెంటు చర్చను కమ్యూనిస్టునాయకుడు శ్రీ భూపేశ్ గుప్త ప్రారంభిస్తూ జగదల్‌పూర్ భవనంలో "మూకఉన్మాది హత్య" జరిగిందని అభివర్ణించారు. స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ లోకనాథ మిశ్రా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బస్తర్ సంఘటనలు జలియన్‌వాలాబాగ్ సంఘటనలను జ్ఞప్తికి తెస్తున్నాయని పోల్చారు.

సంఘటనలకు మాజీపాలకుడే బాధ్యుడు

హోంమంత్రి శ్రీ నందా చర్చకు సమాధానమిస్తూ బస్తర్‌లో జరిగిన అల్లరులు తద్వారా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితికి బస్తర్ మాజీ పాలకుడు వర్గీయ ప్రవీణ చంద్ర భంజదేవ్ మాత్రమే బాధ్యుడని అన్నారు

ఆయన తన వ్యక్తిగత ప్రతీకారానికయి విశ్వాసముతో పూర్తిగా నమ్మిన అజ్ఞానులు అమాయకులు అయిన ఆదివాసులను స్వార్థానికివాడుకున్నాడని శ్రీ నందా విమర్శించారు. చర్చ ప్రారంభం కాగానే మొదట్లో కాంగ్రెసుసభ్యులు కొందరుపాయింట్ ఆఫ్‌ఆర్డర్ లేవాలని ప్రయత్నించగా వైస్‌చెయిర్మెన్ శ్రీ యమ్. బి. భార్గవ తిరస్కరించారు.

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని లేక బస్తర్‌ను కేంద్రపాలనలోకి తీసుకోవాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండు చేశారు. అ ప్పుడే శ్రీ అయ్యరామ్ దాసీ దౌలత్‌రామ్ (జనసంఘ్) కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదాలు తెచ్చుకోవాలని హెచ్చరించారు.

శ్రీ గంగాశరణ్ సిన్హా (ఇండి) ప్రసంగిస్తూ మాజీపాలకుడు భంజదేవ్ మరణించటం ఏదో రహస్యం అల్లుకొని వుందనే ప్రతిపక్షాల ఆరోపణలో పసిక్షేపించారు రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే దర్యాప్తు కమిషన్‌ను నియమించడంకూడా అనుమానాలకు తావిస్తున్నదని ఆయన అన్నారు

కాంగ్రెస్ సభ్యులు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా దృఢవైఖరిని అభినందించారు. వెనువెంటనే దర్యాప్తుకమిషన్‌ను నియమించి మంచిచేశారని, ఈ సంఘటనలను పాఠంగా తీసుకొని ప్రతిపక్షాలు "రాజకీయ ప్రయోజనం" పొందాలని యత్నిస్తున్నాయని వారు విమర్శించారు.

తర్వాత శ్రీ గుల్జారీలాల్ నందా సమాధానమిస్తూ బస్తర్‌లో అధికారాలను ప్రభుత్వం కర్తవ్యం చేయలేదని వివరాలద్వారా ఉదహరించారు-ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి లేక ప్రధాన కార్యదర్శి మాజీ పాలకుని రూపు మాపడానికి కుట్ర పన్నారనే ఆరోపణలు కేవలము నిరాధారమని ఖండించారు. రాష్ట్రప్రభుత్వం ఒకదర్యాప్తు కమిషన్‌ను నియమించినందు కేంద్ర ప్రభుత్వం జోక్యంచేసుకోడం చట్టరీత్యా తప్పని శ్రీ నందా అభిప్రాయం వెలిబుచ్చారు. బస్తర్ అధివాసుల స్థితిగతులను మెరుగుపరచే నిమిత్తం వార్డ మెంబరుల బృందాన్ని పంపడ సాధ్యంకాగలదని ఆయన చెప్పారు.

భారత నౌకాదళానికి త్వరలోనే జలాంతర్గాములు

సమకూర్చగలమని వైస్‌అడ్మిరల్ ఛటర్జీ ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 6

భారత నౌకాదళం త్వరలోనే జలాంతర్గాములను, బ్రహ్మోస్ నౌకలను సమకూర్చుకోగలదని నేడు ఇక్కడ వైస్ అడ్మిరల్ ఎ.కె.ఛటర్జీ వెల్లడించారు.

నౌకాదళ ప్రధానాధిపతి ఛటర్జీ ఇక్కడి నౌకాస్థావరం వద్ద నౌకాదళాల విన్యాసాలను తిలకించిన సందర్భంలో ప్రసంగించారు. భారతదేశానికి ప్రస్తుతం నలుదిశలాలపై భూ-పాంతాలపై పాకిస్తాన్ ఏకైక శత్రువుగా వుందని, పాకిస్తాన్ నౌకాదళములో దాడిచేసిన పక్షములో భారత నౌకాదళాలు తగినపాఠంచెప్పగలవని ఆయన హెచ్చరించారు.

విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతంగా మారినప్పుడు పొగ వల్ల ఇక్కడ నెలకొల్పబడిన భారత నౌకాదళకేంద్రాన్ని మరో చోట స్థాపించవలసివుంటుందని వైస్ అడ్మిరల్ ప్రకటించారు.

---

221 మంది మిజోల పట్టుబడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

221 మంది మిజో జాతీయ ఫ్రంట్ వాలంటీర్లు ఇప్పటికి పట్టుబడ్డారని నేడు లోకసభలో హోంవ్యవహారాలమంత్రి శ్రీ యల్. పాధీ తెలిపారు.

శ్రీ భాగ్లా విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ గత పదేళ్ళనుండి సమర్థవంతముగా తనకార్యాన్ని నిర్వహిస్తూవుందని ప్రకటించారు.

యు. జి. సి లో ప్రభుత్వాధికారు పక్షపాతంఅత్యధికంగావుందని తద్వారా ప్రభుత్వ స్వభావం వెలిపెడుతున్నదనే విమర్శకు మంత్రిజవాబిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు విద్యా, ఆర్థిక, మంత్రిత్వ శిక్షకులతో నిరంతరంగ సంబంధము వుండవలసివుంటుందని చెప్పారు.

అకాశవాణి విశ్వ విద్యాలయం

అకాశవాణిద్వారా ఒకవిశ్వవిద్యాలయాన్ని నిర్వహించాలని శ్రీ కారకేవిహారిదాస్ చేసినసూచనను శ్రీ భాగ్లా అంగీకరిస్తూ అకాశవాణి, టెలివిజన్ ద్వారా అత్యధికంగా విద్యా సంబంధమైన ప్రసారాలు నిర్వహించగలిగే అవకాశాలున్నాయని వారు చెప్పారు.

విద్యార్థుల క్రమశిక్షణ రాహిత్యం గురించి శ్రీ భాగ్లా చెబుతూ విద్యార్థులు ప్రజాలో తమ స్థానాన్ని గమనించగలిగితే క్రమశిక్షణ పటిష్ఠం కాగలదని అభిప్రాయం వెలిబుచ్చారు.

అల్జీరియా- భారత్‌ల మధ్య నూతన వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

అల్జీరియా- భారత దేశాల మధ్య 1966లో మొత్తం రూ- 14 కోట్లకు పైగా వాణిజ్యం జరగగలదని నేడు యిక్కడజరిగిన ఒప్పందమువల్ల తెల్లపడుతున్నది- 1965లో ఉభయదేశాల మధ్య రూ- 6.8 కోట్ల వ్యాపారం మాత్రమే జరిగింది.

అల్జీరియన్- భారత దేశాల ప్రతినిధులమధ్య వివరముగా చర్చలు జరిగిన తరువాత ఒప్పందంపై ఉభయ దేశాలఅధికారులు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంకింద భారత దేశం అల్జీరియయాకు తేయాకు, కాఫీ, మసాలాదినుసులు, పైర్లు ట్యూబులు, మందులు మొదలయిన వాటిని ఎగుమతి చేస్తుంది.

అల్జీరియానుండి భారత దేశానికి పర్చేదిగుమతులు గనుల యంత్రాలు, ఎరువులు, కుడిఇనుము, ఉక్కు మొదలయినవి వుండగలవు.

సర్దార్‌నగర్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

లక్నో, ఏప్రిల్ 6

ప్రస్తుతం దేశాన్నెదుర్కొంటున్న న్యూస్‌ప్రింట్ కొరతను తీర్చటానికి గాను, దేశములో పలుతావులలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగాకృషి చేస్తున్నది.

ఈకార్యక్రమాన్ననుసరించిత్వరలో ఉత్తరప్రదేశ్‌లోని సర్దార్ నగర్‌లో రోజుకు 300 టన్నులన్యూస్‌ప్రింట్ ను ఉత్పత్తిచేయగల ఫ్యాక్టరీ పబ్లిక్‌రంగములో నెలకొల్పేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

(యు-పి-యస్)

జనాభా హెచ్చిపోతున్న నగరాల్లోని సమస్యల పరిష్కారం

ఈయేడు ప్రపంచారోగ్యదినోత్సవం సందర్భంగా డా॥ సుశీలానయ్యర్ సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఈ నెల 7 వ తేదీన జరుగనున్న ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భముగా కేంద్రఆరోగ్యము, కుటుంబ నియంత్రణశాఖ మంత్రి డా॥ సుశీలా నయ్యర్ ఈ క్రింది సందేశం పంపారు.

అనేక రకాలచిక్కులతో కూడిన నగర జీవితం గడుపుతున్న ప్రజలఅవసరాలు ముఖ్యంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన మానసిక, శారీరక ఆరోగ్య రక్షణకు సంబంధించిన వివిధఅవసరాలు తీర్చడానికి అందరూ ఇంకా ఎక్కువ ప్రశ్రద్ధవహించేలా చేసేందుకూ, నగరాలలో మరింత సౌఖ్యదాయకమైన జీవితం గడపడానికి అనువైన వాతావరణం, పరిస్థితులు కల్పించడానికిఆరోగ్యశాఖ ఉద్యోగులు, ఇందుకు సంబంధించిన ఇతరరంగాలకుచెందిన ఉద్యోగులు ఎంతవరకు కృషిచెయ్యగలరో వివరించడానికి ఈసారి ప్రపంచఆరోగ్యదినోత్సవము నిర్వహించబడుతున్నది.

కేంద్రారోగ్యశాఖామంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ ఆరోగ్య దినోత్సవ సందేశమిస్తూ మనదేశ జనాభాలో మూడింట 80 మంది గ్రామాలలో నివసిస్తున్నారనీ వారి ఉపాధి, విద్యా వినోదావకాశాలు అధికంగా ఉండడం చేత గ్రామప్రజలు అధికసంఖ్యలో నగరాలకు ఎగబడుతున్నారనీ నగరాలు అతి శీఘ్రంగా పెరిగిపోతున్నాయిగాని గృహవసతి, పారిశుధ్యం, వినోదము వంటి అంశాలకు సంబంధించి చిక్కు సమస్యలు ఎదుర్కొనవలసివస్తున్నదని ఇదే కాకుండా నగరాలలో మాత్రమే ఎక్కువగా అరిగే రోగుడు, వ్యభిచారంవంటి నేరాలు ఆరోగ్యకారకాలు అధికారం అవుతున్నాయనీ పాఠకులు సంఘ జీవనపద్ధతులే మారిపోతున్నాయనీ అన్నారు

నగరాల్లో ఇండ్లకొరత అన్నిటికంటె పెద్దసమస్య- మనదేశములో పట్టణప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణముగా ఇంకా 50లక్షల గృహాలు నిర్మించవలసి ఉన్నది పట్టణాలలో జనాభా 1961 నాటికే 8 కోట్లకు పెరిగింది వీరిలో దాదాపు నగరంలో 112 నగరాలు, పట్టణాలలో కిక్కిరిసిన ప్రాంతాలలో నివసిస్తున్నారు- పట్టణాలలో జనాభా మున్ముందు ఇంకా విపరీతముగా పెరుగుతుందని శ్రీ మతి సుశీలా నయ్యర్ పేర్కొన్నారు.

1980నాటికి 30కోట్లమంది అదనపు ఆహారోత్పత్తి

జరుగకపోతే ప్రపంచ ఆహార కొరత ఏర్పడుతుందని అమెరికా నిపుణుని సూచన

పారిస్, ఏప్రిల్ 6

ప్రపంచ ఆహారోత్పత్తులు త్వరితగతిని తగ్గిపోతున్నాయని అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో అభివృద్ధి చెందుతున్న దేశాలను అమెరికా హెచ్చరించింది.

ఇతర దేశాల వినిమయానికి అమెరికా నిల్వచేస్తున్న ధాన్యరాశి త్వరితగతిని తగ్గిపోతున్నదని డీన్‌రస్కు సలహాదారు రిచర్డురూటర్ అన్నారు.

21 దేశాల ఆర్థిక సహకార సంస్థ సమావేశములో ప్రసంగిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలు, పెరుగుతున్న జనాభాకు చాలినంత ఆహారపదార్థాలను ఉత్పత్తిచేయటానికి కృషిచేయాలనన్నారు. వ్యవసాయాభివృద్ధి పారిశ్రామికాభివృద్ధికి సమన్వయము ఉండాలన్నారు

ప్రపంచానికే ధాన్యాగారాలయిన అమెరికా, కెనడా దేశాలలో ఒక్క సంవత్సరం వర్షాభావం వల్ల పంటలు పోతే అనర్థాలు సంభవించగలవని ఆకలికి మాడి చావవలసివుంటుందన్నారు.

8.2కోట్ల ఎకరాలభూమిని ప్రత్యేక శ్రద్ధతో సేద్యంచేయటానికి భారత దేశం చేస్తున్న కృషిని అమెరికా రూటర్ వర్ణించారు. భారతదేశము ఆహార సమస్యా పరిష్కారానికి కృషి ప్రారంభించినది గనుక సహాయ స్వీకరణకు తగిన అర్హతలు ఆ దేశానికి ఉన్నాయని వీరు తెలిపారు.

పరతులపై సహాయాన్ని స్వీకరించటము హానికరమేనని ఒప్పుకొంటూ అమెరికా పరతులను పెడుతున్న మాట వాస్తవమేనన్నారు. ఇవి రాజకీయపరతులు కావనీ సహాయము స్వీకరించదేశాలు వ్యవసాయోత్పత్తులను అభివృద్ధిచేయుటకు కృషి చేయాలన్నదే పరతనీ వీరు వివరించారు

ప్రపంచ ఆహారధాన్యాల ఉత్పత్తి ప్రస్తుతం 47కోట్ల టన్నులని 1970వ సంవత్సరానికి మరొక 30 కోట్ల టన్నులు అధికముగా పండించవలసి వుంటుందని రూటర్ సూచించారు.

శ్రీకామరాజుకు శ్రీకిడ్వాయ్ లేఖ

తన రహస్య జీవితం తాత్కాలికమేనని, త్వరలో హృషికేశ్‌నుండి వస్తానని లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ కాకోడ్కర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు ఒకలేఖ వ్రాస్తూతానెన్నాళ్లు ఎక్కడ ఉన్నదీ తెలుపనందుకు పొరబాటును అంగీకరించారు శ్రీకామరాజ్‌ను, శ్రీ మతి ఇందిరను, శ్రీ నందాను కలిసిమాట్లాడి విస్తృత పరిస్థితుల పనుపరించి తన భవిష్యత్కార్యక్రమం ఆధారపడి ఉంటుందని శ్రీ కాకోడ్కర్ తన లేఖలో వ్రాశారు.

సాధ్యమైనంత త్వరలో ఢిల్లీలో తనను కలువాల్సిందిగా శ్రీ కాకోడ్కర్‌ను కోరుతానని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ కాకోడ్కర్ మార్చి 31 శ్రీ రామనవమినాడు శ్రీ కామరాజ్‌కు లేఖ వ్రాశారు. తాను మూడునెలలుగా హృషికేశ్‌లోఉంటున్నట్లు తానెక్కడ ఉంటున్నదీ తన కొక్కడికేతప్ప మరెవ్వరికీ తెలియదనీ ఇందుకు తానే బాధ్యుడనని ఈ పరిస్థితులకు ఎవరినీ ఇబ్బందిపెట్టదలచలేనని ఆలేఖలో శ్రీ కాకోడ్కర్ వ్రాశారు. తన అజ్ఞాతవాసం తన కుటుంబానికాగాని స్నేహితులకు గాని తెలియచేయదలచనీ తన రహస్య జీవనంద్వారా కుటుంబానికి, స్నేహితులకు, పార్టీ నాయకులకుచాలా అందోళన తెచ్చిపెట్టానని కూడా శ్రీ కాకోడ్కర్ వ్రాశారు.

హృషికేశ్‌లో ఒకసాధువు కుటీరంలో శ్రీ కాకోడ్కర్ ఉంటున్నారట. శాశ్వతంగా ఉండిపోవాలనిగాని జీవనాలాపం ఉండాలనిగాని తాను హృషికేశ్‌కు రాలేదనీ ఎప్పుడిక్కడినుండి వెళ్ళిపోయేనీ ఇంకొకానను నిర్ధారించుకోలేకపోయినా ఇకచక్కునకాలం ఉండదలచలేదనీ శ్రీ కాకోడ్కర్ శ్రీ కామరాజ్‌కు వ్రాసిన లేఖలో ఉన్నది.

ఏమైనా తాను సంతోషినని ఈ సూర్యు తాత్కాలికమేనని శ్రీ కాకోడ్కర్ వ్రాశారు.

బొమ్మిలి మంచినీటి సరఫరాకై డబ్బు మంజూరుకు అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 6

బొమ్మిలిలో మంచినీటిసరఫరా పథకాన్ని అమలు చేయడానికి బొమ్మిలి పురపాలకసంఘానికి రూ- 60 వేలను మంజూరు చేయవలసిందని శాసన సభ్యులు శ్రీ వి- కృష్ణమూర్తి వాయుడు, శ్రీ టి- లక్ష్మీనాయుడు, ముఖ్యమంత్రి శ్రీ కె- బ్రహ్మానంద రెడ్డిని కోరారు-

బొమ్మిలిలో మంచినీటిసరఫరా తీవ్రంగా వున్నందున మునిసిపాలిటీ వారు డబ్బు మంజూరుకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు- జిల్లాకలెక్టర్ కూడా మంజూరును సిఫార్సు చేశారు- ప్రభుత్వం పరిస్థితిని గమనించ వలసిందని ఉపన్యాసాలు అభ్యర్థించారు.

అవసరమయిన చర్యలు వెంటనే తీసుకుంటామని ముఖ్యమంత్రి వారికి హామీఇచ్చారు-

ఇండోఅమెరికన్ ఫౌండేషన్

విద్యాశాస్త్రీయ-పరిశోధనలకు ప్రోత్సాహకరమని శ్రీఛాగ్లా

రాజ్యసభలో యు.జి.సి. నివేదికపై చర్చకు సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇండో-అమెరికన్ ఫౌండేషన్ అనే మాతనసంస్థ భారత దేశంలో విద్యా-విజ్ఞానరంగాలలో పరిశోధనను ప్రోత్సహించి అభివృద్ధి పరచగలదని నేడు విద్యామంత్రి శ్రీ యం. సి. ఛాగ్లా మాతనపథకాన్ని ఆహ్వానించారు.

ఈఫౌండేషన్ ద్వారా అమెరికన్ జీవితవిధానాన్ని భారతీయులలోఇంకా కల్పించేప్రయత్నంమాత్రమే జరుగగలదనే కేమూర్‌నిస్టులవిమర్శను విద్యామంత్రి ఖండించారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ నివేదికపై జరిగినచర్చకు నేడు రాజ్యసభలో శ్రీ ఛాగ్లా సమాధానమిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. మనకు అమెరికన్, రష్యన్, చైనా జీవితధారాలు అక్కరలేదు. మన స్వంత జీవితవిధానంపట్ల ఆదరాభిమానాలు మనకు వున్నాయి. మన రాజకీయ-సాంస్కృతిక జీవితాలలోకి విదేశీ సభ్యతను ఇంజెక్టుచేయడంవల్ల మనకు విశ్వాసం లేదని శ్రీ ఛాగ్లా కమ్యూనిస్టుల విమర్శకు సమాధాన మిచ్చారు

వివాహములకు క్రొత్త సరుకులు

N.N CLOTH MERCHANT

నలకంఠం నర్సములు

బట్టల దుకాణం

ESTD. 1914

సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

..ఇపుడు కలపండి

టినోపాల్ బాల్చీడు బట్టల కోసం ఒక పేకెట్!

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెలుపు చేయును

మామూలుగా ఒక బాల్చీడు బట్టలు ఉతకండి. అయితే ఆఖరిసారి జాడించేటప్పుడు మాత్రం ఒక పేకెట్ టినోపాల్ చేయండి. మీ తెల్లని బట్టలు తళతళా మెరుస్తాయి. చీరెలు, దుప్పట్లు, షర్టులు, బోటీలు ప్రతీదానికీ అదనపు తెల్లదనం వస్తుంది.

టినోపాలు శాస్త్రీయ వైట్‌నర్ — బట్టలకు ఏవిధంగానూ చెరపుచేయదు. అల్యూమినియం ఫాయిల్ పేకెట్ టినోపాల్ యొక్క నాణ్యతకు రక్షణ కలిగిస్తుంది. తేమ తగలకుండా కాపాడుతుంది.

నేడే టినోపాల్ వాడి చూడండి!

ఒక పేకెట్‌లో ఒక బాల్చీడు బట్టలు తెల్లనౌతాయి. ధర కూడా తక్కువ.

25 గ్రాముల పేక్‌లో కూడా లభిస్తుంది

టినోపాల్. జె. ఆర్. గైగి ఎస్. ఎ., బాల్. స్విట్జర్‌లాండ్ వారి రిజిస్టర్డు ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగి లిమిటెడ్ పి. ఓ. బాక్స్ 865, బొంబాయి-1 బి.ఆర్

Shilpi SG.229 TEL

శాలివాహన పరాభవ సం॥
వైశాఖ కృష్ణ విదియ
ఉ 11-24 స్వాతి వ 3-31
రాత్రి 8-54 మొ॥ 10-28 వరకు
(శాలివాహనశకము: 17-1-1888)
7-4-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

7 ఏప్రిల్ 1966 గురువారం

విదేశ యాత్రికులకు సౌకర్యాలు

—(o)—

గడచిన సంవత్సరము అనగా 1965లో మన దేశానికి విదేశ యాత్రికుల రాకపోకలు నూటికి అయిదువంతులు తగ్గినట్లు లోకసభలో యాత్రాభివృద్ధి శాఖమంత్రిగారు వెల్లడి చేసినారు. ఈ తగ్గుదలకు కారణాలలో ఒకటి పాకిస్తాన్‌తో అయిదు నెలల క్రింద వచ్చిన సంఘర్షణ గూడ ఒక కారణమని చెప్పవచ్చును. దీనికి తోడుగా మరికొన్ని కారణాలను గూడ లోకసభలో సభ్యులు కొందరు పేర్కొనినారు. కస్టమ్సు శాఖవారి సోదా ఒత్తిడులతో పాటు యాత్రికులకు, విశేషించి విదేశీయులకు, కావలసిన ఆహార, వసతి, విహారాది సౌకర్యాల లోపము గూడ ప్రత్యేకముగా పేర్కొనదగినదని కొందరు సభ్యులు అభిప్రాయపడినారు.

మొత్తముమీద యీ విమర్శలన్నింటిని గుర్తించి, విదేశ యాత్రికుల రాకపోకలకు మన దేశములో ప్రోత్సహించుటకు కావలసిన యేర్పాటులను ప్రభుత్వము చేయగలదని ఆశించుచున్నాము. భిన్న శీతోష్ణ పరిస్థితులు కలిగి, ప్రకృతి రామణీయకానికి, శిల్ప సౌభాగ్యానికి, ఆధ్యాత్మిక ఉత్తేజానికి, వినోద కాలక్షేపానికి అటపట్టులైన ప్రదేశాలు మన దేశములో అనేకముగా నున్నవి. అన్నిటికన్న మిన్నగా విదేశ యాత్రికుల రాకపోకల వలన మనము విదేశ మారకమును తగినంతగా సంపాదించుటకు పుష్కలమైన అవకాశాలు ఉన్నవి. ఈనాడు మనకు విదేశ మారకములోటు అభివృద్ధి ప్రణాళికల అమలుకు ముఖ్య ప్రతిబంధకముగా నున్నది. అందుచేత యీ విదేశ మారకమును సంపాదించుటకు సర్వ విధాల ప్రయోజనకారియైన విదేశ యాత్రికుల పర్యటనను ప్రోత్సహించుటకు ప్రభుత్వము సమస్త సదుపాయాలను కలిగించవలసి యుండును ఈ విషయమై సత్వరమే తగుచర్యలను తీసికొనుట అరుగగలదని ఆశించుచున్నాము.

వరంగల్ పట్టణ అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యముగా తెలంగాణలో వరంగల్ పట్టణము చరిత్రాత్మకముగా కాక ఆధునికముగా కూడ మిక్కిలి ప్రాధాన్యము కలిగిన నగరము. నిజానికి యీ ప్రాంతములో హైదరాబాదు నగరము తరువాత అన్ని విధాల గణనీయమైన పట్టణము వరంగల్ కాని గడచిన కొన్ని సంవత్సరాలలో వరంగల్‌లో పట్టణాభివృద్ధికి రకు అరిగిన కృషి చాల స్వల్పముగా నున్నది. వరంగల్ మునిసిపాలిటీ కాని ప్రభుత్వము గాని యీ పట్టణాభివృద్ధికట్ల అందుకు అవసరమైన ప్రణాళికల అమలుకట్ల తగినంతశ్రద్ధ తీసికొనినట్లు కానరాదు.

ఈ మధ్య మ్యునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి వర్యులు వరంగల్ నగరానికి వెళ్ళినప్పుడు ఒక సభలో చేసిన ప్రసంగములో వరంగల్ నగరాభివృద్ధి సమస్యలను పరిశీలించి, అందుకు అవసరమైన డబ్బును కేటాయించు విషయమై ఆలోచించగలమని చెప్పినారు. ఈ ఉద్ఘాటన వరంగల్ పట్టణ పౌరులలో కొంత ఆశను కలిగించుచున్నది. వరంగల్‌లో నీటివసరులు తృప్తికరముగా లేవు డ్రెయినేజి మొదలైన పట్టణ సౌకర్యాలు బొత్తిగా లేవు విద్యుద్దీపాలు కూడ సందుగొందులలోలేని నిదర్శనాలను అనేకము చూపించవచ్చును. నగర పరిశుభ్రతపట్ల యెటువంటి శ్రద్ధచూపబడుట లేదు. రోడ్ల పరిస్థితి బాగుండలేదు. గృహనిర్మాణ కార్యక్రమాలకు ప్రోత్సాహము స్వల్పముగా నున్నది. ఈ సమస్యలన్నింటిని వరంగల్లులో మ్యునిసిపల్ శాఖ మంత్రి పర్యటనలు ప్రస్తావించినారు. స్థానిక నాయకులు, పట్టణ అవసరాలను గుర్తించి పట్టణాభివృద్ధికి ప్రణాళికల అమలుకు ప్రభుత్వ సహకారమును సంపాదించి, తగు కృషి చేయగలరని ఆశించుచున్నాము.

దక్షిణ వియత్నాం నాయకుల అంతఃకలహం

కలుగచేసుకొనకుండుటకు అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, ఏప్రిల్ 6

దక్షిణ వియత్నాం నాయకుల కలహంలో జోక్యం కలిగించుకోకూడదని అమెరికా నిశ్చయించింది. ఈనిర్ణయం దృష్ట్యా దావాంగు, హ్యూ నగరాలలో ఉన్న అమెరికా సలహాదారులను శాంతిపరంగా ఉపసంహరించారు.

సైగాన్‌లోని రెండుబెటాలియన్‌ల వియత్నాం సైనికులను దావాంగుకు చేర్చుటకు విమానాలను ఇవ్వటంఅంతఃకలహంలో జోక్యంకలిగించు కోవటం కాదని అమెరికా అధికార ప్రతినిధి మార్షల్ రైట్ అన్నారు.

దక్షిణ వియత్నాం అంతఃకలహాన్ని ఆదేశ నాయకులే పరిష్కరించుకోవలసి వుంటుందని రైట్ ప్రకటించారు.

పాట్నాలో త్రాగుడు దుకాణాల దగ్గర పికెటింగ్

పాట్నా, ఏప్రిల్ 6

బీహారు నిషాబందీ పరిషత్తు ఆధ్వర్యాన అఖిల భారత నిషాబందీ పరిషత్తువారి ఆర్థిక సహాయంతో బీహార్, బెంగాల్, ఒరిస్సాకు చెందిన కార్యకర్తల శిక్షణ శిబిరంఫిబ్రవరి 17 నుండి 28 వరకు 10రోజులపాటుపాట్నాలో జయప్రదంగా జరిగింది. బిహారీ దీప్తపత్రు కార్యదర్శి శ్రీ రమావల్లభ చతుర్వేది శిబిరానికి అధ్యక్షత వహించారు. సుష్టకలిగిన 20 మంది కార్యకర్తలు మాత్రమే శిక్షణ శిబిరములో చేర్చుకొనబడ్డారు. సామూహిక ప్రార్థన సూత్రయజ్ఞము, ఉపన్యాసాలు, చర్చలు మొదలగు కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు సాయంకాలము 8 గంటలపాటు శిబిర వాసులంతా పాట్నా నగరంలో ముసల్లహ్‌పూర్‌లోని పెద్ద త్రాగుడు దుకాణంవద్ద పెద్దస్థాయిలో సాగుతున్న పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలలో వారుకావించిన ప్రబోధం అవిరళకృషివల్ల ప్రస్తుతం పాట్నా పట్టణములో మద్యపానానికి వ్యతిరేక వాతావరణం ఏర్పడటమే గాక త్రాగుడు దుకాణాలదగ్గర రద్దీకూడా తగ్గిపోయినదని తెలుస్తూఉంది.

సుల్తాన్ బజారు ఆర్యసమాజ వజ్రోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 6

సుల్తాన్ బజారు ఆర్యసమాజము మే 28 నుండి 31వరకు వజ్రోత్సవాలను జరుపుకుంటుంది. పండిత్ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ఎం. పి. లాలా లాజపత్ గోపాల్ ప్రభృతులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు ఈపండగ ఆర్యసమాజ చరిత్రలో మరపురాని సమ్మేళనము, శిక్షణ సమ్మేళనం, రాష్ట్ర రక్షణ సమ్మేళనం, మహిళా సమ్మేళనం ఏర్పాటు చేయబడుతున్నాయి.

ప్రఖ్యాత హిందూస్థానీ హార్మోనియం వాద్యనిపుణుడు శ్రీ ఎస్. అంజాప్రసాద్ నాయుడు షష్టిపూర్తి ఉత్సవాలకు ఈనెల 2వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం.

ప్రావిడెంట్ ఫండ్ స్థానే పెన్షన్ స్కీము

పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రాం వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

వాల్గవ వంచవర్ష ప్రణాళికాకాలానికి కూడా నిరుద్యోగ సమస్య పరిష్కారము కాదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రాం పార్లమెంటు సభ్యుల అనధికార సలహా సంఘ సమావేశములో వెల్లడించారు.

వాల్గవ ప్రణాళికా కాలములో ఎంత మేరకు నిరుద్యోగుల సంఖ్య తగ్గేదీ వీరు చెప్పలేదు

ప్రావిడెంట్ ఫండు స్థానే పెన్షన్ స్కీము. కుటుంబ పెన్షన్ నిధిని ప్రారంభించాలన్న విషయాన్ని సలహా సంఘము పరిశీలించింది. ఈస్కీమును రూపొందించుటకు 1966లో ఏర్పరచబడిన కమిటీ ఇంతవరకూ రిపోర్టు అంద చేయలేదు.

ప్రావిడెంటుఫండుకు ఉద్యోగులూ, యజమానులూ చెల్లించిన సొమ్ము నుండి కొంత భాగాన్ని కుటుంబ పెన్షన్ నిధికి కేటాయించాలని అభిప్రాయ పడుతున్నారు. ఈ నిధి నుండి, అకాల మరణానికి గురైన ఉద్యోగి కుటుంబానికి నెలకు కనీసం రూ. 25/- చొప్పున చెల్లించాలని సూచించబడింది.

ప్రావిడెంటు ఫండులో తమవాటా చెల్లించని యజమానులమీద ప్రావిడెంట్ ఫండు కేసులు పెట్టబడుతున్నట్లు కూడా మంత్రి చెప్పారు.

ఈ సమావేశములో లోన్స్ విషయముకూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది దేశ ఆర్థిక పరిస్థితులు పరిగణలో గనుక, ఈసమస్యపై వివాదము లేవదీయకుండా ఉభయపక్షాలు సంప్రదింపులు జరిపి సామరస్య పూర్వకముగా పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

పరిశ్రమలకు లైసెన్సులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 6

ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చెయ్యని 286 పరిశ్రమలపేర్లను కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ లోగడ ప్రకటించింది. ఈ పరిశ్రమలు నెలకొల్పేందుకు లైసెన్సులకోసం పెట్టుకొనే దరఖాస్తులను లైసెన్సులుజారీచేసే ప్రత్యేక సంఘంతో సంప్రదించ నవసరం లేకుండానే 1951వ సంవత్సరపు పరిశ్రమల (అభివృద్ధి, క్రమబద్ధీకరణ) చట్టం నిబంధనల క్రింద తిప్పివొట్టడం జరుగుతుంది. అయితే మాన్స్‌ఫిల్డ్, కాగితం, కాగితపు అట్టలు, కాగితం తయారీకి ఉపయోగించే కర్రగుజ్జు వీటికి సంబంధించి ప్రస్తుత ఉన్న పరిశ్రమల విస్తరణకు లేదా ముడిసరుకు పుష్కలముగా ఉండి వినియోగించుకుంటూఉన్న ప్రాంతాల్లో కొత్తగా ఇటువంటి పరిశ్రమలు నెలకొల్పడానికిగాను పెట్టుకొనేదరఖాస్తులను మాత్రం వాటి యోగ్యతా యోగ్యతలను బట్టి పరిశీలించడం జరుగుతుంది. ఇలా దరఖాస్తులు పెట్టుకొనానికి అవకాశంఉన్న మరో 98 పరిశ్రమల పేర్లను ఈ మంత్రిత్వశాఖ పరిశీలించింది. వీటికి సంబంధించిన నిబంధనలు ఈ సంవత్సరం పూర్వ 80వ తేదీ వరకు అమలులో ఉంటాయి.

పంజాబీ సుబాలో సివిల్ సప్లయిస్ రద్దు

చండీగఢ్, ఏప్రిల్ 6

భాషా ప్రాతిపదికపై రూపొందించబడే పంజాబీసుబా ప్రాంతంలో ఆహార సమస్యనేదిలేదు కాబట్టి సివిల్ సప్లయిస్ శాఖను రద్దుపరచడానికి లేఖ నిబ్బందిలో అధికారాలాన్ని తొలగించుటకో జరుగుతుందని అధికారవర్గాలు భావిస్తున్నాయి.

పోతే హరియాణా ప్రాంతములో అధికశాతం బండరుపాగుకు వలసువడని భూమిఅనటంవలన ఆహారధాన్యాలపై సంపూర్ణంగా కేంద్రంపైనే ఆధారపడక తప్పదు. (యు-పి-యస్)

ప్రధానౌషధాల జాబితాల తయారీ

సలహాసంఘం నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

దేశంలో ఉత్పత్తిచేసేందుకూ లేదా విదేశాలనుంచి దిగుమతి చేసుకునేందుకు గాను ప్రధానమైన మందుల, వైద్య చికిత్సాసాధనాజాబితాలను రూపొందించడంలో సలహా ఇచ్చేందుకు భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించనది. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు ఈ సంఘానికి అధ్యక్షులు.

హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి-కె- నాయర్ ఈ సంఘ సభ్యులలో ఒకరు మందులశాఖ కంట్రోలర్ ఈ సంఘంలో సభ్యులుగానూ, ఈ సంఘానికి కార్యదర్శిగానూ పనిచేస్తారు.

ఈ సంఘం పదవీకాలం వస్తుతానికి మూడు సంవత్సరాలు. అవసరమయినప్పుడు ఈ సంఘం మరికొంత మందిని సభ్యులుగా చేర్చుకోవచ్చును.

బొంబాయిలో లక్షా యాభైవేల విదేశ మారక ద్రవ్యం పట్టుబడి

బొంబాయి, ఏప్రిల్ 6

బొంబాయి కరెన్సీరెట్‌కు చెందిన దొంగ బంగారం గాలింపు శాఖవారు నిన్న దక్షిణ బొంబాయిలోని లేవు ప్రాంతంలో ఒక వ్యక్తి వద్ద పెద్ద మొత్తంలో విదేశీమారక ద్రవ్యాన్ని పట్టుకొన్నట్టు తెలుస్తున్నది.

ఆ వ్యక్తివద్ద ఈ శాఖవారికి మొత్తం 4,998 బిటిషు పౌండ్ల స్టెర్లింగ్ (దాదాపు రూ 1,50 000) లభించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ కరెన్సీ స్మాగ్లింగ్ చేసినుకున్న తర్వాత ఆ వ్యక్తిని విచారణ నిమిత్త నిర్బంధించారు.

నిరసిల్లకు మంచినీటి సరఫరా పథకం

రాష్ట్రఆర్థికమంత్రిచే శంకుస్థాపన

కరీంనగర్, ఏప్రిల్ 5

నిరసిల్ల పట్టణానికి రు. 12 89 లక్షలతో మంచినీటిని సరఫరాచేయు పథకానికి రాష్ట్ర ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి అన్నిరంగాలలోను స్వయం సమృద్ధతను సాధించడానికి ప్రజలు కృషిచేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఆహార విషయంగా మిగులురాష్ట్రంగా ఉన్నందుకు మనం గర్విస్తున్నామని ఈ యేడు ఆంధ్రా సవ్యంగా జరుగుతే కోటి టిన్‌టల్ బియ్యాన్ని ఎగుమతిచేయగలమన్నారు ఆర్థికమంత్రి, పోచంపాడు ప్రాజెక్టు కయి రు. 79కోట్లు కావలసిఉండగా రు. 2కోట్లు మాత్రమే ఈయేడు మంజూరు చేయబడినవని ఈప్రాజెక్టుకు తగుధనాన్ని మంజూరు చేయుటకు కృషి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి విద్యా కమ్యూనికేషన్ లు పరిశ్రమల విషయములో ప్రాంతీయ సంఘం చేస్తున్న కృషిని వివరించారు.

ఈసమావేశంలో కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు జె చొల్కారావు గూడా పాల్గొనగింరారు. శ్రీ నరసింగరావు ఎం. ఎల్. ఎ సభికులకు స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షులు రాజిరెడ్డి ఎం. ఎల్. ఎ. జె మల్లారెడ్డి రాంగోపాల్ రెడ్డి గారలు ప్రసంగించారు.

శ్రీమిహిర్ సేన్ విజయం

తీవ్రమైన అలలు తట్టుకుంటూ గం. 25·44 ని. కాలంలో ఈదినట్లు వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 6

ప్రఖ్యాతభారతీయ ఈతగాడు శ్రీ మిహిర్ సేన్ పాక్ జలసంధిని విజయవంతంగా ఈదాడు. వీరితకు పూర్వం ఇంగ్లీషు ఛానల్‌ను కూడా ఈదారు రెండు దేశాలలోనూ విజయవంతంగా ఈదిన తొలిభారతీయులు వీరే!

లోగడ ఒక సింహళ పౌరుడూ, ఒక భారతీయుడూ ఈ జలసంధిని ఈదారు.

నిన్న ఉదయము 5-40 గంటలకు వీరు సింహళ ఉత్తర ప్రాంతములోని తలైమన్నార్ వద్ద సముద్రములో దిగారు. ఇరవై యైదు గంటలసలభయి వాలుగు నిమిషాలపాటు ఈది నేటి ఉదయం 7-24 గంటలకు భారత తీరాన్ని చేరారు.

వీరు కలకత్తానివాసి; వయస్సు 88 సంవత్సరాలు; భారిస్టరు పట్టాను పొందారు. 1953 లో ఇంగ్లీష్ ఛానలును విజయవంతంగా ఈదాడు.

సముద్రంలో అలలు తీవ్రంగా ఉండటంచేత ఈదుట బహుకష్టమైంది. బంగాళా ఖాతం, హిందూమహాసముద్రం కలసే ప్రాంతం కావటంచేత ఈప్రాంతములో పాములూ పార్కు చేపలు అధికంగా వుంటాయి, దీనికి తోడు నిన్న పౌర్ణమి కావటంచేత సముద్రం పెద్ద అలలతో కల్లోలితంగావుంది.

వీరివెంట వంటలేసుకుని నలుగురు సైన్యవారు వెళ్ళారు.

భారత నావికా దళానికి చెందిన నౌకలు మూడు వీరి రక్షణగా వెళ్ళాయి. అవసరమైతే వైద్య సహాయము కూడా చేయుటకు మోటారుబోట్లు కూడా వీరి సహాయంగా పంపారు. వీరి సతీమణి శ్రీమతి బెల్లా సేన్ కూడా ఒక బోటులోవుండి భర్తను ప్రోత్సహిస్తూవుంది.

మొదట అరు మైళ్ళ దూరాన్ని శ్రీ సేన్ ఐదు గంటలలోనే ఈదారు.

ఈదుతున్న కాలంలో వీరికి గ్లూకోజ్ తేనె ఆహారముగా ఇచ్చారు. బిస్‌వాటర్, కొబ్బరినీరు, నిమ్మరసం కూడా ఇచ్చారు.

శ్రీ సేన్ విజయవార్తను విని రాష్ట్రపతి వీరికిఅభినందన సందేశాన్ని పంపారు.

తుంగభద్ర నీరుతో ఉరవకొండవద్ద విద్యుచ్ఛక్తి ఉత్పాదన

అవకాశాల పరిశీలన

హైదరాబాదు, ఏప్రిల్ 6

ఉరవకొండవద్ద కాలువద్వారా తుంగభద్ర నీరును పెన్నారు నదిలోనికి విడదలి నప్పుడు ఆ నీటితో విద్యుచ్ఛక్తిని ఉత్పాదనచేసే అవకాశాలున్నాయని ఈ ప్రతిపాదను విద్యుచ్ఛక్తిశాఖ పరిశీలిస్తున్నదని మిడ్ పెన్నార్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ హనుమంతరావు తెలిపారు. తుంగభద్రఎగువ కాలువ రెండవదశలో ఉరవకొండవద్ద కాలువ తవ్వడముద్వారా పెన్నారు నదిలో తుంగభద్రజలాలను వదలడానికి అలోచిస్తున్నారు. ఇక్కడ నీరు 260 అడుగుల ఎత్తునుండి పెన్నార్ నదిలోకి వదలవలసి ఉన్నది కాబట్టి విద్యుచ్ఛక్తి ఉత్పాదన అవకాశం ఉన్నది. అలే ఈ ఎగువకాలువవల్ల లభించేనీరు వీడాదిలో ఐదు నెలలు మాత్రమే. అందువల్ల మిగతా ఏడు నెలల విషయమై ప్రత్యామ్నాయాన్ని ఆలోచించాల్సిఉంటుంది.

ఎగువ కృష్ణా ప్రాజెక్టు కేంద్రానికి మైసూరుఅభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

120కోట్ల రూపాయల నిర్మాణముతో తలపెట్టిన ఎగువ కృష్ణా ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, నిర్వహణ బాధ్యతలను కైకొనవలసిందిగా కేంద్రాన్ని మైసూరు ప్రభుత్వం అభ్యర్థించింది.

ఈవిషయంగా భారత ప్రధానితోనూ, కేంద్ర నీటిపారుదల విద్యుత్ శాఖామంత్రితోనూ మైసూరు ముఖ్యమంత్రి వ్యయంగా విజ్ఞప్తిచేయటం జరిగింది.

మైసూరు రాష్ట్రంలోని తరుగు ప్రాంతాలయిన గుల్బార్గా రాయచూర్, బీజాపూర్ జిల్లాలకు నీటిపారుదల సౌకర్యాలు కల్గించుటకు ముఖ్యోద్దేశంగా ఈప్రాజెక్టు తలపెట్టబడింది.

మూడు దశల్లో పూర్తిచేయటానికి అనువయిన సాంకేతిక రచనతో ప్రారంభించబడును. ఈప్రాజెక్టు నిర్మాణానికి తొలిదశకు కావలసిన వ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం సమకూర్చింది. అయితే తక్కినరెండు దశలు పూర్తిచేసేందుకు ఆర్థిక స్థోమత లేకపోవటం వలన కేంద్రాన్ని అభ్యర్థించక తప్పిందిగాదు. ఇందునిమిత్తం పార్లమెంటులోని మైసూరు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం భారత ప్రధానిని కలుసుకొని, ఒత్తిడి తీసుకురావటానికి ప్రయత్నించటం అయుగుతుందని తెలుస్తున్నది.

(యు. పి. ఎస్.)

కాంగ్రెసును ఓడించుటకు ప్రతిపక్షాల ఐక్యత

అవసరమని సంయుక్త సోషలిస్టు పార్టీ మహాసభ తీర్మానం

కోట, ఏప్రిల్ 6

కాంగ్రెసును అధికారంనుండి తొలగించుటకు ప్రతిపక్షాలన్నీ కలసికట్టుగా వ్యవహరించాలని సంయుక్త సోషలిస్టు పార్టీ మహాసభ తీర్మానించింది.

కాంగ్రెసు అవినీతి పాలనను ఎదుర్కొనుటకు త్యాగం చేయటానికి సంసిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలను హెచ్చరించుతూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

జగదల్పూరులోఆదివాసులమీదనిర్దాక్షిణ్యంగా జరిగిన కాల్పులనుఖండిస్తూ వెంటనే మిశ్రా మంత్రివర్గాన్ని తొలగించాలని కోరుతూ సభవారు మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

తమపార్టీ హింసను ప్రోత్సహించుతున్నదనీ, ప్రజాస్వామిక సంస్థల విచ్ఛిన్నానికి పూనుకొన్నదనీ కొందరు చేసిన ఆరోపణలు యదార్థం గాదనీ, తాము అహింసనే ఆచరిస్తున్నామనీ డా॥ లోహియా వివరించారు.

కాంగ్రెసు తనకున్న మెజారిటీని అక్రమంగా వినియోగించుకొంటూ శాసనసభలలోనూ, పార్లమెంటులోనూ వ్యవహరిస్తున్నదని ప్రతిపక్షాలకు న్యాయంగా లభించవలసిన రక్షణ లభించటంలేదనీ అన్నారు.

కాకినాడలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల దాడి

విద్యుచ్ఛక్తి వాడకంపై వచ్చిన పేచీని పురస్కరించుకొని

హైదరాబాదు, ఏప్రిల్ 6

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మొన్న అప్పారావు అను వాడిని ఇంటిపై దాడిచేసి కొంత ఫర్నీచర్‌ను నష్టపరిచారు

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కొందరు ఈతని ఇల్లుడు రామారావు ఇంట కిరాయాకు ఉండేవారని వారు ఎక్కువగా కాల్చిన విద్యుచ్ఛక్తిడబ్బు చెల్లించే విషయమై పేచీ వచ్చిందని రామారావు ఒకరిద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులపై చేయి చేసుకున్నాడని తెలుస్తున్నది. దీని పై ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రామారావు ఇంటికి వెళ్లగా అచ్చట ఆతడు లేడు. విద్యార్థులు అక్కడినుండి అప్పారావు ఇంటిపైకి వెళ్ళారు. ఈలోగా పోలీసులు వచ్చి పరిస్థితుల అదుపు చేశారు. విద్యార్థులకు రామారావు క్షమాపణ చేసుకున్నాడు.

శాఖామంత్రితోనూ మైసూరు ముఖ్యమంత్రి వ్యయంగా విజ్ఞప్తిచేయటం జరిగింది.

మైసూరు రాష్ట్రంలోని తరుగు ప్రాంతాలయిన గుల్బార్గా రాయచూర్, బీజాపూర్ జిల్లాలకు నీటిపారుదల సౌకర్యాలు కల్గించుటకు ముఖ్యోద్దేశంగా ఈప్రాజెక్టు తలపెట్టబడింది.

మూడు దశల్లో పూర్తిచేయటానికి అనువయిన సాంకేతిక రచనతో ప్రారంభించబడును. ఈప్రాజెక్టు నిర్మాణానికి తొలిదశకు కావలసిన వ్యయాన్ని రాష్ట్రప్రభుత్వం సమకూర్చింది. అయితే తక్కినరెండు దశలు పూర్తిచేసేందుకు ఆర్థిక స్థోమత లేకపోవటం వలన కేంద్రాన్ని అభ్యర్థించక తప్పిందిగాదు. ఇందునిమిత్తం పార్లమెంటులోని మైసూరు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం భారత ప్రధానిని కలుసుకొని, ఒత్తిడి తీసుకురావటానికి ప్రయత్నించటం అయుగుతుందని తెలుస్తున్నది.

(యు. పి. ఎస్.)

అతివాద కమ్యూనిస్టులు విడుదలకు ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 6

ప్రస్తుతం డిటెన్షనులోవున్న వెయ్యిమంది అతివాద కమ్యూనిస్టులలో చాలమందిని వదలి వేయుటకు ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియవచ్చింది.

ఈనెలాఖరు వారంనుండి వీరి ఇట్టుఇట్లుగావిడుదలచేస్తారు.

నాయకత్వాన్ని మాత్రం వెంటనే విడిచిపెట్టే సూచనలులేవు ఇటువంటి వారు సుమారు రెండువందల మంది వుంటారని భావించబడుతున్నది.

ఇంగ్లీషుభాషా లోపం గల భారత విద్యార్థులు

యునైటెడ్ స్టేట్సులో వారికి ప్రత్యేక తరగతులను నడుపాలి వస్తున్నదని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇంగ్లీషు భాషా జ్ఞానం తగినంతగా లేకపోవడంవల్ల యునైటెడ్ స్టేట్సులో వస్తున్నకొందరు భారతీయవిద్యార్థులు తమ కోర్సులను సరిగా చేర్చుకొనలేకపోతున్నారని వాషింగ్టన్‌లోని భారతదౌత్య కార్యాలయంప్రభుత్వానికి తెలిపినది.

నేడు లోకసభలో ఈ సమాచారాన్ని విద్యామంత్రి ఎం. సి. చాగ్లా తెలిపారు.

అమెరికన్ విశ్వవిద్యాలయాలు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం తగినంతగా లేని విద్యార్థులకు కొన్ని వేలు ఇంగ్లీషు భాష కోర్సును ఇచ్చి తర్వాత రెగ్యులర్ కోర్సులందు చేర్చుకుంటున్నారనీ గుజరాత్ నుండి వెళ్ళేవిద్యార్థుల్లో ముఖ్యంగా ఇట్టి లోపం కాన్పిస్తున్నదన్నారు.

ఓరుగల్లు సాహితీగురువులు శ్రీగార్లపాటిరాఘవరెడ్డి అస్తమయం

హనుమకొండ, ఏప్రిల్ 6

తెలంగాణ సాహితీరంగములో చిరకాలముగాకృషిచేసి సాహితీగురువు అనిపించుకున్న శ్రీ గార్లపాటిరాఘవరెడ్డిగారు కరీంనగరులో, వారి కుమారుని గృహంలో స్వర్గస్థులైనారు పరమపదించారు. [illegible] రాఘవరెడ్డిగారు [illegible] ఇండలో పనిచేసిన సచ్చిదానంద మతములో సంకావ సభ అరిపారు.

శ్రీయుతులు కాళోజీ సోదరులు, పాములపర్తి సదాశివరావు, వెలిదెనరసింహమూర్తి, వే నరసింహారెడ్డి మరమోళ, రాజేశ్వరరావు, వెంకట రామనర్సయ్య ప్రభృతులు ఈ సభకు హాజరయ్యారు

శ్రీ కాళోజీనారాయణరావుగారు మాట్లాడుతూ గార్లపాటివారుఒక్కరితో కాక అందరికీ ఆప్తుడనీ సభికులందరినీ, వారితో గల తమపరిచయపు అనుభవాలను తెలియచేయవలసిందనీ కోరారు.

శ్రీ పాములపర్తి సదాశివరావు మాట్లాడుతూ గార్లపాటి గొప్ప వివేకియనీ, వారు చెప్పేది ఆచరించి చూపేవారనీ, అగుణమే వారి వైవుత్వకార్యాలనీ, అభిమానం, గౌరవం కలుగజేసిందనీ అన్నారు. స్థానిక సాహితీ ప్రియులంతా వారి సంస్మరణార్థము వారి జీవిత చరిత్రనూ, శేషాంశ సావనీర్‌ను వెలువరిస్తే బాగుంటుందని అన్నారు

శ్రీ వెలిదెనరసింహమూర్తి మాట్లాడుతూ గార్లపాటి అందరికీ కావలసినవాడనీ, పండ్ల తరబడి పరిచయమున్న వారనీ కొద్దిరోజులు ఆదరించేవారనీ అన్నారు మానవికంగా కాము బాధపడుతున్న సమయములో వారిసాన్నిధ్యం, శాంతిని, మభాన్ని ప్రసరించేదనీ చెప్పుతూ, రాఘవరెడ్డిగారివిత్రజీవితాన్ని వివరించారు. వారి పవిత్రాత్మకు శాంతి కలుగాలనీ భగవంతుని ప్రార్థించారు.

శ్రీ కాళోజీరామేశ్వరరావుమాట్లాడుతూ గార్లపాటి అవసాన దశలో మానసికంగా చాలా బాధపడ్డారనీ చెప్పూ, గాద్గదికమైన కంఠముతో ఇక మాట్లాడలేకపోయారు.

శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్మారక సంచిక వెలువరించాలన్న పాములపర్తి అభిప్రాయంతో ఏకీభవించారు వారి సమగ్ర జీవిత చరిత్రను కూడా వెలువరించాలనీ వారి మానసిక బాధకు కారణాలు కూడా వివరించాలనీ అన్నారు.

శ్రీ వే. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ రాఘవరెడ్డిగారు చాలా రచనలుచేశారనీ వారి రచనలు అముద్రితముగా నున్నవానిని, వీలువెంబడి వెలుగులోకి తీసికొనిరావాలనీ అందరూ అందుకు సహకరించాలనీ విజ్ఞప్తిచేశారు.

ఇంకా డాక్టరు వేంకటరామనరసయ్య మొదలయిన ప్రముఖులు, తమకు ర

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 4-4-1966

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం 88 (డి) సెక్షన్ ప్రకారం 17 మంది కౌన్సిలర్లు చేసుకున్న తీర్మానం మేరకు కమిషనర్ పైన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశమును దారుషఫా కార్పొరేషన్ హాలులో 15-4-66 శుక్రవారం సా॥ 8-00 గం॥ జరుపబడి టౌన్ వార్డులలో జరిగిన తృప్తికరమైన పనులకు విరుద్ధంగా హైమ్రుమున్ ఫిర్యాదుల అనేక విధములైన కారణాల పరిశోధనకై ఒక అడ్ హాక్ కమిటీ నియామకమునకు ప్రతిపాదన పరిశీలనకు.

(గౌరవనీయ మేయర్ ఆజ్ఞపై ప్రకారం)

కార్యదర్శి

విజయవంతమైన 14వ సంయుక్త వారం



నోడబోమాడండి

శ్రీ అనురూపా ఫిలిమ్స్

పేలాటి యుద్ధము

రామినేడు

దర్శకత్వం కె. రాజేశ్వరరావు

తారాగణం: ఎన్. టి. రామారావు, భానుమతి, గుమ్మడి, అంజలీదేవి, శారదా రావు, జమున, హరనాథ్, వాసంతి, బాలయ్య, ఎల్. విజయలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, ముక్కామల.

రీగల్ హైదరాబాద్ — సెలెక్టు బోలారం

ఆటల సమయాలు 6-00, 9-30 — 2-15, 6-00, 9-30

—ఉషా రిలీజ్

9వ సంయుక్త వారం

★

సంగీతం: ఘంటసాల

సంభాషణలు: సముద్రాల

తారాగణం: ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి దేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

రాజ్యం వారి రమణి

నిర్మాతలు శ్రీధరరావు, రాజ్యం. దర్శకత్వం కె. కామేశ్వరరావు B.A.

★

ప్రభాత్ హైదరాబాద్ — సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ నిజాంపేట్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి—వరంగల్ రమేష్—విజయవాడ

నేటి రాత్రి — నేటి రాత్రి

జాతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో జనామోదం పొందిన చిత్రం.

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తారాగణం: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

వసంత్ — హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ

9వ సంయుక్త వారం

మహమూద్, ముంతాజ్‌ల హాస్యం మిమ్ముల కడుపుబ్బ నవ్వించును

కల్పనా లోక్స్: "కాజల్"

(ఈస్ట్‌మన్ కలర్)

తారాగణం: రాజ్‌కుమార్, మీనాకుమారి, ధర్మేంద్ర, పద్మిని, కైలాష్‌కుమార్, దుర్గాఖోటె, జాగీర్దార్, తివారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి — దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి — పాటలు: సాహిర్

లిబర్టీ-హైదరాబాద్ — ప్రకాశ్-హైదరాబాద్ — నటరాజ్-నిజాంపేట్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30 — రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

మరియు రీగల్-జహీరాబాద్ — రీగల్-పారంగాబాద్

—హేమ ఫిలిమ్ ఎక్స్ఛేంజ్ (బెంగుళూరు) ధవళక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

హైదరాబాదు-ఎ

శుక్రవారం ఏప్రిల్ 8

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం॥వా॥ 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా॥ 7-15 లలిత సంగీతం, 7-30 గాంధీమార్గము, 7-45 మొహమ్మద్ రైసుల్ హసన్: సితార్, 8-00 అం॥వా॥ 8-15 వందే భారతము, 8-30 షేక్ సుభాన్ సాహెబ్: క్లారినెట్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 పని కావాలి (విజయవాడ నుండి రిలే), 1-30 అం॥వా॥ 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 వాతావరణసూచన, 2-01 చిత్రసంగీత్, 2-10 ఉ॥వా॥, 2-20 ఇందిరాబాయ్ ఖడిల్కర్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్యపఠనము, 6-00 అం॥వా॥, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె॥వా॥, 7-15 దీక్ష (విజయవాడ నుండి రిలే), 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి రూపకం (విజయవాడ నుండి రిలే), 7-45 మూర్తి శేషగిరావు: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ్: మృదంగం, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 వస్తుశాంతం, 9-00 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 10-00 మొహమ్మద్ రైసుల్ హసన్ సితార్, 10-30 అం॥వా॥, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసారసమాప్తి.

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు) (హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 గానసుధ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాదు ఎవలె, 9-15 ఆంగ్లములో, 9-30 హైదరాబాదు ఎవలె, 10-00 షేక్ సుభాన్ సాహెబ్: క్లారినెట్, 10-30 హైదరాబాదు ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా॥, 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15 వాద్యసంగీతం, 7-30 గాంధీమార్గము 7-45 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥ 8-30 హైదరాబాదువలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పనికావాలి, 1-30 అం॥వా॥, 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం (హైదరాబాదు నుండి రిలే), 6-00 అం॥వా॥, 6-05 వాద్యబృందము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి (హైదరాబాదు నుండి రిలే) 7-00 తె॥వా॥, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి [రూపకం] 7-45 సంగీత కచేరి (హైదరాబాదు నుండి రిలే), 8-55 వస్తుశాంతము, 9-00 అం॥వా॥, 9-15 ఆంగ్లములో, 9-30 సాహిత్యనందిని, 10-00 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, 10-30 అం॥వా॥, 10-35 ప్రసార సమాప్తి.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42362

హైదరాబాదు, ఏప్రిల్ 6

మిపశాయలు	310-00 318-00
ఉల్లిగడ్డ	22-00 25-00
చింతపండు	20-00 130-00
నువ్వులు	150-00 180-00
కుసుమలు	98-00 105-00
ఆముదాలు	118-00 120-00
వేరుశనగపప్పు	142-00 155-00
ధనియాలు	150-00 270-00
ఉల్లిపాయలు	00-00 33-00
పసుపుగోల	110-00 28-00
పసుపుకాడి	110-00 120-00
ఉలవలు	64-00 66-00
బెల్లము	48-00 50-00
తయిదలు	68-00 70-00
కందులు తెం	87-00 88-00
కందులు ఎం	77-00 79-00
పెసళ్ళు	95-00 96-00
మినుములు	84-00 85-00
శనగలు	117-00 119-00
పత్తిగింజలు	72-00 75-00
మినప పప్పు	103-00 105-00
పెసర పప్పు	123-00 125-00
కందిపప్పు పెం	109-00 111-00
కందిపప్పు చిం	96-00 98-00
శనగపప్పు	95-00 98-00
బస్తీ గోధుమలు	120-00 134-00
శగ్గతి ..	125-00 140-00
ఎర్రపి ..	110-00 120-00

దానాంగులో ప్రశాంత పరిస్థితులు

ప్రధానికి సంప్రదింపులవల్ల ఏర్పడినట్లు తెలిపిన

దానాంగు, ఏప్రిల్ 6

ప్రధానికి సంప్రదింపులు జరిపిన పిదప, దానాంగులో పరిస్థితులు కొంత ప్రశాంతంగా ఉన్నాయి.

పిరు స్థానిక పైనికాధి కారులతో సంప్రదింపులు జరిపారు.

సంప్రదింపులు జరుగుతున్నా ఉభయ పక్షాలు 700 గజాల వెడంగా అభిముఖముగా అన్నిటికీ సన్నద్ధమై స్థావరాలలో కూర్చొ ఉన్నారు

ఈసమస్య రాజకీయము కనుక, దానిని రాజకీయముగానే పరిష్కరించాలని జనరల్ చు ఎన్ అన్నారు.

సైగాన్ తిరిగివచ్చి, ప్రధాని దానాంగు ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగించారు. గత ఆదివారము రేడియో ప్రసంగములో ఆరోపించినట్లు దానాంగ్ కమ్యూనిస్టుల ఆధీనములో లేదనీ ప్రకటించారు

ప్రజా ఆందోళనను చూచి ఎన్నికల ప్రయత్నాలు సైనిక ప్రభుత్వం ప్రారంభించింది, వచ్చే సంవత్సరాంతములో జరుపాలన్న ఎన్నికలను ప్రారంభ కాలములోనే జరుపవలసి వట్లు తెలియవస్తున్నది.

జాన్సన్ వాగ్దానంచేసిన ఆహార పదార్థాలు

భారతదేశానికి పంపుటకు

సెనేటు వ్యవసాయ ఉపసంఘం ఆమోదం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 6

భారత దేశానికి ఆహార ధాన్యాలు పంపే కార్యక్రమాన్ని విన్న అమెరికా సెనేట్ యొక్క వ్యవసాయ ఉపసంఘం ఆమోదించింది. ఈనిర్ణయాన్ని సెనేట్ నేడు ధృవపరుస్తుందని భావించబడుతున్నది.

ఈకార్యక్రమము ప్రకారం భారత దేశానికి 85 లక్షల టన్నుల గోధుమ, మొక్కజొన్న, వంటకాల కుసరిందే నూనె, పాలపొడి, పత్తి, పొగాకు పంపబడతాయి.

కమిటీసమావేశములో పాల్గొంగిన్నూ 28 దేశాలు 15 కోట్ల డాలర్ల విలువ చేసే పదార్థాలు భారత దేశానికి పంప నిశ్చయించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్కు వెల్లడించారు.

సహాయమునేసే విషయాన్ని 18 దేశాలు పరిశీలిస్తున్నాయి; 31 దేశాలు భారత దేశపు విజ్ఞప్తికి ఇంకా సమాధానము పంపలేదు. 48 దేశాలు తను అసహాయతను తెలిపాయని రస్కు చెప్పారు.

భారత దేశములో కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటించుచున్నారన్న వార్త యథార్థమే గా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ ప్రజలు పస్తులుండటములేదనీ, కరువు పరిస్థితులు ఏర్పడలేవనీ, ఆహార లోపానికి - పస్తులుండటానికి మధ్యస్థమైన పరిస్థితులు ఉన్నాయనీ వివరించారు.

9-30 సాహిత్యనందిని, 10-00 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, 10-30 అం॥వా॥, 10-35 ప్రసార సమాప్తి.

లేపాక్షి దేవాలయక్షీణస్థితి

హైదరాబాద్, ఏప్రిల్ 6

అనంతపురం జిల్లాలోని హిందూపురానికి 9 మైళ్ళ దూరములోగల ప్రసిద్ధ లేపాక్షి దేవాలయము బాగా శిథిలావస్థలో ఉన్నది. పురాతత్వశాఖవారు కాని ప్రభుత్వము కాని ఈ దేవాలయ శిథిలాలు ఇంకా పడిపోకుండా నివారించుటకు తగు ఏర్పాట్లు ఏమీ చేయలేదు. ఈదేవాలయములో స్తంభాలపైన ఇతర ప్రదేశాలలోని శిల్పాలు కాక గోడలపైన కప్పులోపల భాగం మీద చేయబడిన వర్ణచిత్రాలు ఆనాటి శిల్పకళా పాఠవాన్ని చాటుతున్నాయి రాష్ట్రదేవాదాయశాఖను ఈ దేవాలయానికి ఎట్టి సహాయం లభించలేదు ఈ దేవాలయ చరిత్రను అనవరాలను వివరించే ఒక పుస్తకాన్ని ప్రచురించారు.

శ్రీలాల్ బహద్దూర్ శాస్త్రి సమాధి

ఉన్న ప్రాంతానికి విజయఘాట్‌గా నామకరణం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

యమునానదీ తీరంలో శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి సమాధిఉన్న ప్రాంతానికి విజయఘాట్ అని నామకరణము చేశారు.

ఇచ్చట శాస్త్రి స్మృతి చిహ్నముగా సమాధిని నిర్మింపచేయాలని సమాధి కమిటీ నిశ్చయించింది. ఈ కమిటికి ఉపరాష్ట్రపతి అధ్యక్షులుగాఉన్నారు. శ్రీ శాస్త్రి ఇచ్చిన పైనాపిల్, పైకిసాన్ అన్న నినాదాలను వారి సమాధిపై చెక్కించాలనికూడా కమిటీ నిశ్చయించింది.

ఈ కార్యక్రమం మొదటిదశ ఖర్చులకుగాను రు. 40,000 మంజూరు చేశారు. పని పర్యాలు ప్రారంభం కావడానికి పూర్వమే ముగియాలనికూడా భావించబడింది.

కారు ప్రమాదంలో సర్వోదయ కార్యకర్త శ్రీ రెంగల్ రెడ్డి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆంధ్ర దేశంలో భూదాన గ్రామదానాల కార్యక్రమంలో నిమగ్నులై అపారమైన కృషి చేస్తున్న కడపజిల్లా అనంతాళ్ళపేట మేనేజర్ ట్రస్టీ, ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయమండలి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మం మరో కార్యకర్త శ్రీ రెంగల్ రెడ్డితో కూటు మార్చి 15వ తేదీ రాత్రి తిరుపతిలో గ్రామదాన తుఫానుయాత్రకై తిరుపతినుండి బయలుదేరి చంద్రగిరికి వెళ్ళుచుండగా తోవలో ఆర్. టి. సి. బస్సు ఢీకొని ప్రమాదానికి గురి అయినారు. శ్రీ రెంగల్ రెడ్డి వెంటనే మరణించారు వీరబ్రహ్మం పడిపోగా వారి కుడిచేతి ఎముక విరిగిపోయింది, తిరుపతిలో వారికి చికిత్స జరుగుతూవుంది.

తిరుపతి కొండమీదికి రోప్ వే

నిర్మాణానికి 6 లక్షలు కేటాయింపు

తిరుపతి, ఏప్రిల్ 6

చంద్రగిరి లోయవైపునుండి తిరుపతి వేంకటేశ్వరుని దేవాలయంవద్దకు ఎలక్ట్రిక్ రోప్ వే నిర్మించడానికి వీలు సమావేశమైన తిరుపతిదేవస్థానం బోర్డు నిర్ణయించింది. శ్రీ జి. జగన్నాథరాజు అధ్యక్షతనవహించారు.

ఈ రోప్ వే నిర్మాణానికిగాను 86 లక్షలు కేటాయించబడ్డాయి. జపాన్ సహాయం గల ఒక కంపెనీ ఈ రోప్ వే నిర్మాణాన్ని మూడు సంవత్సరాల్లో పూర్తి చేయగలదని తెలుస్తున్నది.

ఈ రోప్ వే ద్వారా గంటకు రెండు వందల మంది యాత్రికుల్ని కొండమీదికి చేర్చవచ్చు.

స్వర్ణ సింగ్ తో కేవల్ సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భారత ప్రభుత్వంతో చర్చలకు మిత్తం రాజధానికి వచ్చిన పాకిస్తాన్ లో భారత హైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్ నేడు విదేశాంగశాఖ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్‌ను కలిశారు

పాకిస్తాన్ లో తాష్కెంటి ఒప్పందం అనంతర పరిణామాలను గురించి శ్రీ కేవలసింగు విదేశాంగ మంత్రికి తెలియజేశారు. పాకిస్తాన్ లో కైబా అధ్యక్షుని పర్యటన ప్రభావం గురించిన తన అభిప్రాయాన్ని కూడా ఆయన చెప్పారు.

ప్రజల రాకపోకలకు పరిమితులలో 48 గస్తీ కేంద్రాలను తిరిగి తెరువాలన్న భారత ప్రభుత్వ ప్రతిపాదనకు పాకిస్తాన్ నుండి పట్టిజవాబూ రాలేదని తెలుస్తున్నది.

జమ్ము-పైల్ కోటరంగంలో 40 ఎకరాల మేరనుండి మన సేనలు వైదొలగ లేదన్న పాక్ ఆరోపణను గురించి కశ్మీరు ప్రశ్నానికి కూడా పాకిస్తాన్ అంగీకరించలేదట.

హైదరాబాదు ప్రభుత్వ సంగీత మహా విద్యాలయం 1965 సంవత్సరములో జరిగిన సంగీత విశారద ఫైనల్, కర్ణాటకసంగీత గాత్రపరీక్షలో ద్వితీయ స్థానంలో ప్రథమములుగా ఉత్తీర్ణులైన శ్రీ మునిగంటి పురుషోత్తమాచార్యులు.

చైనాచే పెద్దయెత్తున గోధుమల కొనుగోలు

కెనడా మాతన ఒప్పందం చేసుకొన్నట్లు వెల్లడి

విన్నిపెగ్, ఏప్రిల్ 6

గోధుమలుకొనుటకు లోగడ చైనా కెనడాతో ఒప్పందం చేసుకొన్నది. కొనుగోలు పరిమాణాన్ని హెచ్చించుతూ ఉభయదేశాలు నిన్న మరొక ఒప్పందం చేసుకొన్నాయి నూతన ఒప్పందం ప్రకారము 1969వ సంవత్సరము జూలై 31వ తేదీలో చైనా కెనడా 168 నుండి 280 మిలియన్ బుషెల్సు గోధుమను చైనాకు పంపుతున్నది.

లోగడ జరిగిన ఒప్పందం ప్రకారం కెనడా 112-186.7 మిలియన్ టన్నులు మాత్రమే సప్లయిచేయవలసి యున్నది.

బ్రిటిష్ మంత్రివర్గ సభ్యుల పేర్ల ప్రకటన

విదేశాంగమంత్రిగా మైకేల్ స్టీవర్టు, కామన్వెల్తుమంత్రిగా ఆర్థర్ బాటంలీ నియామకం

లండన్, ఏప్రిల్ 6

బ్రిటిష్ లేబరుపార్టీ ప్రభుత్వ మంత్రుల పేర్లను హెరాల్డు విల్సన్ నిన్న ప్రకటించారు.

ప్రధాని, హెరాల్డువిల్సన్, ఆర్థిక వ్యవహారాలమంత్రి జార్జి బ్రౌన్, విదేశాంగమంత్రి మైకేల్ స్టీవర్టు. ఆర్థిక మంత్రి: జేమ్స్, చాన్సలర్.

రక్షణమంత్రి: డెన్నిస్ హీలే, హోంమంత్రి: రాయ్ జంకిన్సు కామన్వెల్తు వ్యవహారాలమంత్రి: ఆర్థర్ బాటమ్లీ.

మైసూరుకు చక్కెర ఫ్యాక్టరీ, ఎరువుల కర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

మైసూరురాష్ట్రములో మరిమూడు చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు అనుమతించటానికి కేంద్ర ప్రభుత్వము యోచిస్తున్నది.

బీటు హిరయూర్, కొల్లేగల్, మొగలాకవాడి జిల్లాలో నిర్మించటానికి నిర్ణయించబడింది.

చక్కెర ఫ్యాక్టరీలేగాక, ఎరువుల కర్మాగారాన్నొకదాన్ని నిర్మించే విషయం గూడా కేంద్రంవారి పరిశీలనలో ఉంది.

పటా ఆరున్నర లక్షల టన్నుల ఎరువును ఉత్పత్తి చేయటమే లక్ష్యంగా ప్రైవేట్ రంగములో నిర్మించ దలచిన ఈ కర్మాగారానికి; కేంద్ర ప్రభుత్వంచే సర్వహించబడుతున్న ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, ట్రావాన్‌కూర్ లిమిటెడ్ వారు ప్రాజెక్టు నివేదికను తయారు చేశారు.

(యు. పి. ఎస్.)

వరదల నివారణకు 25 కోట్లు

లక్నో, ఏప్రిల్ 6

ఉత్తరప్రదేశ్ స్థితి, ఆన్నీఉన్నాయి అల్లుడినోట్లో శని వుందన్న సామెతను బుజువు చేస్తుంది. జీవనదులున్నాయి; సారవంతమైన భూములున్నాయి కాని నీటా వరదల మూలముగా కోట్ల కు కోట్ల రూపాయల్నీ విలువ నంటనష్టమవక తప్పటము లేదు. 25 కోట్ల రూపాయల వ్యయముతో వరదలను ఆరికట్ట 1.75 మిలియన్ల ఎకరాల భూములకు శాశ్వత రక్షణ కలిగించే పథకానొ కదాన్ని రాష్ట్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళికలో చేర్చింది.

వరదల నివారణకు గాను రాష్ట్ర ప్రభుత్వం నేటివరకూ రూపొందించిన కార్యక్రమం కింద, 16 కోట్ల రూపాయల వ్యయముతో 12 లక్షల ఎకరాల భూమికి రక్షణ కలిగించటం జరిగింది.

(యు. పి. ఎస్.)

హరిజన నవయువక సేవక మండలి ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 6

ఈమధ్య హరిజన నవయువక సేవక మండలి, నల్లపోచమ్మ బాగ్‌లిస్తి ఎన్నికలు జరిగినవి. ఇందులో ఈక్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షులు: (1) నల్లెరాములు, ప్రధానకార్యదర్శి (1) ఎడ్ల ఎల్లయ్య, సహాయకార్యదర్శి (1) డి. శంకర్, కోశాధికారి: (1) సూర్య మోహన్ రావు,

సభ్యులు: (1) (1) రాములు, (1) డి. పోచయ్య, (1) కొమ్ము ఎంకయ్య (1) రామస్వామి, (1) సాయిలు.

రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 6

ఉపరాష్ట్ర రాజ్యసభకు ఎన్నికైన శ్రీయుతులు పల్లి కార్జునరావు, కె. పి. వాగిరెడ్డి, నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

శివ సంయుక్త వారం

"మాతృదేశం పర్దిల్లాలి" రక్తాక్షరాలతో లిఖించబడినది.

మనోజ్ కుమార్ నిర్మించు:

షహీద్

తారా: మనోజ్ కుమార్, కామినీ కౌశల్, కిరణ్ కుమార్, ప్రాణ్.

రాయల్ హైదరాబాద్ — అంజలి నిజాం హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు తీరంధాజ్ - గుల్బర్గా

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

అంజలి

జనరల్ బజార్, నిజాం హైదరాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥

"కర్ణ"

(తెలుగు) (ఈస్ట్‌మన్ కలర్)

తారా: ఎన్. టి. రామారావు, దేవిక, సావిత్రి

రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

కొంటెనే కొంటాను



ప్రభాత్ ఇంక్

నేడే ఆఖరి రోజు

శ్రవణపేయమైన సంగీతంతో ఆనందాన్ని పంచిన చిత్రం

దర్శకత్వం: ఏరాత్ ఫిల్మ్స్ ఆమోగి

(వయోజనులకు మాత్రమే)

తారా: పృథ్వీరాజ్, కర్మిలాటాగూర్, కైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్

దర్శకత్వం: బిశ్వజిత్ — సంగీతం: ఒ.పి.నయ్యర్

జమ్‌ఖుద్ మహల్

(ఏర్ కండిషన్డు) హైదరాబాద్

3 ఆటలు: 3-30, 6-30

ప్రేక్షకులకు గమనిక

రేపటినుండి ఈ చిత్రం ఆసాటాకీస్‌లో చూపబడును.

—జగత్ పిక్చర్స్ రిలీజ్

8వ సంయుక్త వారం

తారాగణం: అన్నపూర్ణమ్మగారి మనవడు

కామ్యగరం

దీపక్ హైదరాబాద్ ★ అజంతా నిజాంపేట్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

పురజనుల కోర్కెపై 8-4-66 సా॥ 2-30 మ్యాట్నీతో మామూలు ఆటలలో ప్రారంభం

అలంకార్ టాకీస్

నిజాంపేట్

వినోదా వారి:

దేవదాస్

కొత్త ప్రింటు (తెలుగు)

తారా: ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, లలిత, ఎస్. వి. రంగారావు, అర్. నాగేశ్వరరావు

ప్రకటన

హైదరాబాద్, నిజాంపేట్ నగరములలో 1-4-66 నుండి వర్తించునట్లు మా నీఫా థియేటర్సుకు మెసర్స్: ఎస్. కె. పి. ఆఫీస్ గంజ్, హైదరాబాద్ వారిని డిస్ట్రిబ్యూటర్‌గా నియమించివామని తెలియపుటకు సంతసించుచున్నాము.

సేల్స్ అండ్ సర్వీజ్ ఆఫీసర్

ది నిజాం సుగర్ ఫాక్టరీ లిమిటెడ్

హైదరాబాద్-(ఆం॥ప్ర॥)

అమ్మకమునకు

హైదరాబాద్ మల్లేపల్లిలో సోఖుల్ టాకీసు ఎదుట 1250 చ. గజముల స్థలముతో కూడుకొండు, ఇండ్లతో గల మల్లీలు నెంబర్లు 840, 841, 842, 43 నివాసము వ్యాపారములకు తగియున్నట్టివి అమ్మకమునకు గలవు. సేవారికి సదవకాశం ఈ అవకాశాన్ని పోగొట్టుకోకండి: పూర్తి వివరములకు సంప్రదించండి:

ద్వారకదాస్ వల్డ్ మేఘ్‌రాజ్

ప్రసిద్ధ క్లాత్ స్టోర్, సుల్తాన్‌బజార్, జడిచావిడి వద్ద.

హైదరాబాద్ - (ఆం.ప్ర) ఫోన్ నెం: 46877.

రేపే మా 12-30కు గొప్ప విడుదల

అత్యుత్తమ వినోదాన్నిచ్చే హాస్యరస చిత్రం.

ఫెండ్ మూవీస్:

లాగీ నహీ ఛూటే రామ్

(భోజ్‌పురిలో)

నిర్మాత: తివారి — దర్శకత్వం:- కుందన్ కుమార్ — సంగీతం: చిత్రగుప్త

తా: మహమూద్, టుక్‌టుక్, నజీర్ హుసేన్, తివారి, అన్వర్ హుసేన్, హెలన్.

అశోక్ - హైదరాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: మా 12-30 3-30, 6-30, 9-30

—మోడరన్ ఆర్టు అండ్ వీనీ సెంటర్ రిలీజ్

రేపే మధ్యాహ్నం 3-30 గం. కు గొప్ప విడుదల

రెండు వేల సంవత్సరాల క్రితం ప్రఖ్యాతిగాంచిన మహారాజు సృష్టించిన నూతన శకపు గాథ

రాజ్‌రూప్ ప్రొడక్షన్స్: # మహారాజ విక్రమ్

తా: మహిపాల్, అనితాగుహ, బి. ఎమ్. వ్యాస్, జేలోస్, సుందర్, టుక్ టుక్, మధుమతి, లక్ష్మీదాయ.

దర్శకత్వం, సంగీతం: ఎస్. ఎస్. తిపాతి.

కృష్ణా - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్

షీష్‌మహల్ అమీర్‌పేట సుబాష్ ముషీరాబాద్

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

రేపే ఉదయం 11-00 గంటలకు వస్తున్నారు....

అడుగడుగునా అత్యద్భుత ఘట్టాలుగల కళాత్మక శృంగారమయ విజ్ఞానభక్తి రసోజ్జ్వల గాథలో అంచాలకూ అభినయాలకూ చూపి అలరించగల మీ అభిమాన నటీనటులు సమ్మేళన చెందిన అనుపమాన చిత్రం.

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల — నిర్మాత: తోట సుబ్బారావు

తా: యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి, ధాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్‌బాబు, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య.

సాగర్ - హైదరాబాద్ కమల్ - హైదరాబాద్

రేపటినుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ 11-00, 2-30, 6-00, 9-30

అంజలి - సికింద్రాబాద్

రేపటినుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ 10-30, 2-15, 6-00, 9-30

టికెట్స్ తరగతి ఆటల వేళలలో అడ్వాన్స్ బుకింగ్.

మరియు లక్ష్మీటాకీస్ - (వరంగల్)

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy M. A. for the Golkonda publicaitons, Ltd At Golkonda printingpress Hyderabad (A.P.)

సంకట పరిస్థితిలో చేనేతపరిశ్రమ

కేంద్ర ఎక్సైజుడ్యూటీ తగ్గింపునకు విజ్ఞప్తి

వరంగల్, ఏప్రిల్ 6

తెలంగాణా ప్రాంతీయ చేనేత సంఘాలు కార్యదర్శి మరియు వరంగల్ యారన్ మర్చంట్సు, అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ కూచన రాజవీర్ గారిట్లా ప్రకటిస్తున్నారు.

మనభారతదేశమందలి కుటీరపరిశ్రమలలో చేనేతపరిశ్రమ అగ్రస్థానాన్ని వహిస్తున్నది. కొన్ని లక్షల కుటుంబాలకు జీవనాధారం. కల్పిస్తున్న యీ పరిశ్రమను జాతీయ రక్షణ కల్పించి మిల్లుగుడ్డలపోటీనే నలిగిపోకుండా ఒక సంక్ష ప్రభుత్వం సహకరిస్తూ మరొక వంక చేనేతకుపయోగపడుసూలుపై నేటి నూతన బడ్జెటులో ఎక్సైజు డ్యూటీ భరించవలసిరావడం విచారించింది.

ఎన్ ఎఫ్ 22 కౌంట్లకుండి ఆపై కౌంట్లకు (నం 26 ఆపై కౌంట్ల సూలు) రకరకాల సూలు తదితరసూలు మీద పెంచిన ఎక్సైజు డ్యూటీ హెచ్చింపు చేసూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెటువల్ల ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడియున్న చేనేతపరిశ్రమ చావుదెబ్బ తినగల ప్రమాదం రాపురించింది. ఈ హెచ్చింపు వల్ల ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములలోని చేనేత పరిశ్రమకు తీరని అపకారంజరుగగలదు.

ప్రత్యేకంగా చేతిమగ్గం సూలు కిలోగ్రాము పెట్టెపై ఒకటి నుండి రెండు రూపాయల చొప్పున పెంచుతున్నారు. ఇందువల్ల సూలుధర పెరుగుతుంది. చేనేతపారిశ్రామికులకు ఉత్పత్తి వ్యయంకూడా భారం అవుతుంది. చేతి మగ్గం సూలుమీద 66 2/8 శాతంనుండి 400 శాతం వరకున్న పవర్లూం సూలు మీద 28 1/8 శాతం నుండి 66 2/8 శాతం వరకున్న హెచ్చింపు డ్యూటి నడుతుంది; ఈ పద్ధతి చేనేతపరిశ్రమను పూర్తిగా నిరుత్సాహపరచేందుకే ఉద్దేశించినట్లు విస్పష్టం అవుతోంది. పవర్లూం పరిశ్రమకు పక్షపాతం చూపి చేనేతపరిశ్రమను దెబ్బతీయటానికే పన్నా నిస్సందేహము. చేనేత పరిశ్రమను అన్నివిధాల ప్రోత్సహించి అభివృద్ధిపరచగలవని ప్రకటించిన ప్రభుత్వ కల్పితవిధానానికే ఈ డ్యూటీహెచ్చింపు గొడ్డలిపెట్టు

తాము ఉత్పత్తిచేసిన నిరుకులను మార్కెటులో పూర్తిగా అమ్ముకొనలేని దుస్థితిలోఉన్న చేనేత పారిశ్రామికునిపై ఈ హెచ్చింపు ప్రభావం వల్ల తరంగం యావత్తూ కుదించిపోగలదని వేరుగా చెప్పనక్కరలేదు. ఇది మూలిగేనక్కపై తాటిపండు పడినట్లే

ఇంతేగాక దూదిమీద సూలుమీద సెంట్రల్ సేల్సుటాక్సును పెంచటానికి అదేవిధముగా రాష్ట్రాలలోనూ పెంచే వీలునుకల్పించడానికూడా ఆలోచనీయ ప్రతిపాదనలున్నాయి. ఒకవైపు ఎక్సైజుడ్యూటీ మరొకవైపు సేల్సు టాక్సు గోడదెబ్బ రెండుదెబ్బలా ఒకే సారి చేనేతపరిశ్రమను కూల్చివేస్తాయనటం అతిశయోక్తి కాదు

ఇటువంటి దుష్పరిణామాలకు దారితీసే ఈ పన్నుల ప్రతిపాదన నుండి రాయితీసాధించవలసిన బాధ్యత చేనేత పరిశ్రమను వాణిజ్యసంస్థలపై ఉన్నదనటము నిస్సందేహం. కాబట్టి చేనేత పారిశ్రామికులూ, మాస్టర్ నేతన్లు పారి సంస్థలూ సమావేశాలకు పిలిచి తీర్మానములద్వారా రాయబారములు పెళ్ళుటంద్వారా కేంద్రప్రభుత్వంనుండి రాయితీసాధించటానికి పూనుకొనవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చేతులుకాలిన తర్వాత ఆకులుపట్టుకొన్నా వృథాకాబట్టి యావన్మంది కొన్నిలక్షల కుటుంబాల జీవన సమస్య అయిన ఈ అంశంపై తక్షణ చర్యలు గైకొనవలెనని అత్యర్థిస్తున్నాను.

ఉర్దూ జాతీయ ఐక్యతకు చిహ్నము

శ్రీ కాళోజీ రామేశ్వరరావు ప్రసంగం

కరీంనగర్, ఏప్రిల్ 6

కరీంనగరం జిల్లా అజామన్ తరక్కి ఉర్దూ పజాన మార్చి 26 న రాత్రి 9 గంటలకు జిల్లా పరిషత్తు కమిటీ హాలులో శ్రీ అబ్దుల్ జలీల్ గారి అధ్యక్షతన "అదబి మజ్లిస్" అను సాహిత్య సమావేశము జరిగింది. వరంగల్ జిల్లా అంజుమన్ తరక్కి ఉర్దూ అధ్యక్షులు, ప్రసిద్ధ ఉర్దూ కవి శ్రీ కాళోజి రామేశ్వరరావు (శాద్)గారు ప్రధాన అతిథిగా ఈ సమావేశములో పాల్గొన్నారు. శ్రీ కాళోజి, ఉర్దూ భాష మన జాతీయ ఐక్యతకు చిహ్నమంటూ ఉర్దూ అభివృద్ధికి అందరు ప్రయత్నము యాలని కోరారు.

కరీంనగరం జిల్లా అంజుమన్ తరక్కి ఉర్దూ కార్యదర్శి శ్రీ కమాల్ కరీంనగర్ గారు "శ్రీ బి లోక్ చందు మహారూం" గురించి తన వ్యాసము చదివినారు. శ్రీ అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ శ్రీ కాళోజీలాంటి వ్యక్తుల వల్లనే ఆంధ్రరాష్ట్రములో ఉర్దూకు గూడ కావన హక్కులను లభించినదని అన్నారు.

శ్రీయుతులు కాళోజి రామేశ్వరరావు (శాద్) నాసర్ సిద్దికి, బిస్మిల్ ఎం.ఏ. గఫ్ఫార్ జర్క్, కాజీ, అన్వర్ మరియు అహమద్ పాషా గారలు తమ కావ్యాలు చదివినారు. అరబి మజ్లిస్ కార్యదర్శి శ్రీ కాజీ కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఎన్నికలు

కరీంనగరం రోటరీ క్లబ్ ఎన్నికలు మార్చి 30 న జరిగినవి. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వి. చలపతి రావు అధ్యక్షులు. శ్రీ ఆర్. యస్. ఆర్. శర్మ ఉపాధ్యక్షులు, శ్రీ కె. విద్యాసాగర్ కార్యదర్శి, డా॥ కాల్ రెడ్డి సహాయ కార్యదర్శి, శ్రీ రాగి లింగమూర్తి కోశాధికారి, మేజర్ రఫీ అద్దీన్ అహమద్ సార్జంట్ ఎట్ ఆర్మ్స్, మరియు శ్రీయుతులు ముకుంద్‌లాల్ మిశ్రా అడ్వకేట్. యస్. నాగభూషణం, జి. తిరుపతి డైరెక్టరుగా ఎన్నికైనారు.

ప్రభుత్వ డైవర్సు ఆసోసియేషను

కరీంనగరంలో ప్రభుత్వ డైవర్స్ ఆసోసియేషన్ స్థాపితమైనది. శ్రీయుతులు తురాబ్‌ఖాన్ (ఆటవీశాఖ) అధ్యక్షులు, యస్. లక్ష్మీనర్సు (జిల్లా పరిషత్తు) ఉపాధ్యక్షులు, మొహమ్మద్ మహబూబ్ అలి (కలెక్టరేట్) కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ రహమాన్ (పి డబ్ల్యు. డి.) సహాయ కార్యదర్శి, ఖాజా మొయిన్ అద్దీన్ (డిస్ట్రిక్టు పంచాయత్) కోశాధికారి, సి. ఎర్రన్న (పంచాయతి సమితి కరీంనగర్) మొహమ్మద్ ఇస్మాయిల్ (వ్యవసాయ శాఖ), సహబూబ్ అలి (పి. డబ్ల్యు డి.) షేఖ్ మొహమ్మద్ (జిల్లా పరిషత్తు ఇంజినియర్ శాఖ), తాహర్ అలి (విద్యా శాఖ), గౌస్‌ఖాన్ (జిల్లా పరిషత్తు) సభ్యులుగా ఎన్నికైనారు.

తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు అభివృద్ధి

ప్రభుత్వం నాగార్జునసాగరు ఆయకట్టుకు మార్చడం అనుచితమని విమర్శ

హైదరాబాదు, ఏప్రిల్ 6

తుంగభద్ర ఎగువకాలువ క్రింద ఆయకట్టు అభివృద్ధికై ప్రత్యేకించిన ధనాన్ని ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధికి వాడుటకై మళ్ళించినది.

తుంగభద్ర ఎగువకాలువ క్రింద ప్రభుత్వం వచ్చే జూన్‌లో 35 వేల ఎకరాలకు నీరు వదలటానికి నిర్ణయించినది. ఖుమ్మనుండి తరి వ్యవసాయానికై భూమిని అభివృద్ధిపరచడం తగువ్యయ ప్రయాసలు డబ్బు ఖర్చుతో కూడుకొన్న పని ప్రభుత్వం ఈ కాలువ క్రింద వదలడంలో నీరును ఎంతమంది వ్యవసాయదారులు వినియోగించుకుంటారో ఆలుమానంగా ఉన్నదని అనంతపురం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ టి రామచంద్రారెడ్డి తెలిపారు.

ప్రభుత్వం ఇంతకు క్రితం ఇదేవిధంగా వ్యవహరించిందని ఈ జిల్లాలో జామ నివారణ పనులకై ప్రతిపాదించిన రుణములను గుంతకల్లు కాలువ త్రవ్వకానికై మళ్ళించగా తాము ముఖ్యమంత్రివెళ్ళి కలిశామని దానిపై తిరిగి ఆ డబ్బు జామ నివారణ పనులకై ఇవ్వబడినదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

తుంగభద్ర రిజర్వాయర్‌లో నీరు 1540 నుండి 1571 అడుగుల ఎత్తు వరకు వస్తేనే ఈ ఎగువకాలువకు నీరు సరఫరా అవుతుందని ఈ నీటి సరఫరా ఆయా సంవత్సరాలలో వర్షాలు కురవడంపై ఆధారపడి ఉంటుందని వీరు సూచించారు. ఈ కాలువక్రింద లభించే నీటివల్ల వెంటనే పరిసంట ఉత్పత్తి పెరుగకపోయినా, పేరుపెరగ కొన్నలు మొదలగు ఇతర పంటల ఉత్పత్తి అయినా పెరుగుతుందన్నారు.

గ్రామదానాల సంఖ్య నిరుత్సాహకరం

తిరిగి వినోబా గ్రామదాన యాత్ర

హైదరాబాదు, ఏప్రిల్ 6

అంబేడ్‌పూరులో ఇప్పటివరకు పుండి విశాంతి తీసుకొంటున్న వినోబా తమ నిర్ణయాన్ని మార్చుకొన్నారు రోజుకు 125 గ్రామాలు చొప్పున తమకు దేశమందంతటనుండి లభిస్తూవుంటే అంబేడ్‌పూరులోనే ఉండిపోగలనని వినోబా గతంలో చెప్పారు. ఆశించిన అందజేయగలమని వివిధ ప్రాంతాల సర్వోదయ నాయకులు వారికి వాగ్దానంచేశారు. కాని ఫిబ్రవరి మాసంలో ఆ నాయకులు తమ వాగ్దానం నెరవేర్చుకోలేకపోయారు. కోరుకు 66 శాతమున మాత్రమే గ్రామదానాలు లభించాయి. యీ సంఖ్య వినోబాజీకు తృప్తి కలిగించలేదు. అదు పలన తిరిగి వారు గ్రామదాన తుఫాన్ యాత్రను ప్రారంభించడానికి నిర్ణయించుకొని మార్చి 16 వ తేదీన అంబేడ్‌పూర్ నుండి బయలుదేరి పురులియా, గిరిజీ, జముయీ చేరుకున్నారు. గోగరీ, బిహారీపూరు గ్రామాలమీదుగా 22 వ తేదీ సాయంకాలానికి కానీ పకరా (పూర్ణియా) చేరుకొన్నారు.

వీరికి ప్రాంతంలో ఆరుమాసాల్లో 10 వేల గ్రామదానాలు సేకరించాలనే లక్ష్యంతో వినోబాజీ పేర్కొన్నారు. ఆ కాలమాన్నుండి వీరు పర్యటన ప్రారంభించారు. ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి 5,080 గ్రామదానాలు వీరు లభించాయి.

అందు ఒక్క పూర్ణియా జిల్లాలోనే ఫిబ్రవరి 28 వ తేదీ నాటికి 846 గ్రామదానాలు లభించాయి. వీరు నిర్మాణ కార్యకర్తలను మరింత ఉత్సాహంతో పనిచేసి శక్తి కంటికి విధి యోగించి గ్రామదాన సంకల్పాన్ని విజయవంతంచేయమని, వినోబాజీ ప్రత్యేకంగా విజ్ఞప్తిచేశారు. గ్రామదాన తుఫాను కార్యక్రమ ప్రగతిని గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీ వినోబాజీ తుఫాను కార్యక్రమాన్ని గురించి చింతలేదు అది తన వేగంతో సాగుతుంది సాగితీరుతుంది. కాని ఒక నిర్ణయంచేసుకొని అందునిమిత్తం సంకల్పంచేసుకొన్నతరువాత దానిని పూర్తి చేయకుండా యితర పనులలో మనస్సు నిమగ్నంచేస్తే అట్టి సంకల్పకులకు అధ్యాత్మికంగా అమితనష్టం కలుగుతుంది- ఈవిధంగా చూచినా అది వాంఛనీయంకాదు. అని నిర్మాణ కార్యకర్తలకు హెచ్చరిక జారీచేశారు.

హృదయకోశ సవ్వడిని ప్రసారంచేసే కొత్త పద్ధతి

లండన్, ఏప్రిల్ 6

బ్రిటిషు వైద్యశాస్త్ర పరిశోధకులు మొదటిసారిగా హృదయకోశ సవ్వడిని టెలిఫోన్‌లో ప్రసారంచేసే పద్ధతిని మార్చి 29 న లండన్‌లో ఇయోలెండిక్ ఇంజనీరింగ్ ప్రదర్శన లో చూపించారు. రోగిపరిస్థితిగురించి నిపుణులు ఎప్పటికప్పుడు తమలోతాము చర్చించుకొనడానికి ఈ పద్ధతి ఉపయోగపడుతుంది- గుండెబ్బు లక్షణాలను త్వరగా కనిపెట్టి, వ్యాధి ముదరకముందే చికిత్స చేసేందుకు ఉపయోగపడుతుంది- బ్రిటన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్, జనరల్ పోస్టాఫీస్ ఉమ్మడిగా తయారుచేసిన ప్రత్యేక పరికరాలతో లండన్‌లో ఒక ఆస్పత్రి శస్త్రచికిత్సా మందిరంలోని రోగి హృదయస్పందనను ఎలక్ట్రోకార్డియోగ్రామ్‌గా ప్రదర్శన స్థలివద్దకు ప్రసారంచేశారు దానిని విస్తృతంచేసి, రోగి పరిస్థితిని నిర్ణయించడానికి ఉపయోగపడే గ్రాఫ్‌ను తయారుచేశారు.

ఈ పద్ధతి విరివిగా వాడుకలోకివస్తే బ్రిటన్‌లో ఒక ప్రాంతంలో ఆయినా రోగి హృదయకోశ పద్ధతిని టెలిఫోన్‌లో లండన్‌లోని నిపుణుని సలహాతీసుకొనేందే సౌకర్యం ఎక్కువవుతుంది.

యు. జి. సి. ఆమోదం లేకుండా స్థాపించే విశ్వవిద్యాలయాలు

గ్రాంట్లు మంజూరు చేయవద్దని బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

విశ్వవిద్యాలయగ్రాంట్ల కమిషన్ కేంద్రవిద్యామంత్రిత్వశాఖ ఆమోదం లేనిదే పరాష్ట్ర ప్రభుత్వములు నూతనవిశ్వవిద్యాలయాన్ని స్థాపించిన పక్షములో విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్‌కు ఆ యూనివర్సిటికి గ్రాంటును నిరాకరించేఅధికారం ఇవ్వనుండి వుంటుంది-

యు. జి-సి. చట్టాన్ని పై అధికారానికి అనుగుణముగా సవరించవలసి ఉరిగింది.

విద్యాశాఖమంత్రి శ్రీయమ్. సి-చాగ్లా నేతృత్వంలో ఒక కమిటీని పార్లమెంటు పరిశీలించారు-

సవ్రూగ్రమిటీ సిఫార్సుకనుగుణంగా వైస్‌ఛాన్సలర్‌లను యు-జి-సి. సభ్యులుగా నియమించడానికి వీలులేదని కూడా మంత్రి చెప్పడించారు.

ఈసవరణబిల్లును రేపుపార్లమెంటులో పరిశీలనకు పెట్టనున్నారు.

సుధన్వా దేశ్ శాసన సభలో అవిశ్వాస తీర్మానం వోటమి

భూపాల్, ఏప్రిల్ 6

మధ్యప్రదేశ్ మంత్రివర్గంపై ప్రతిపక్షాలుతెచ్చిన అవిశ్వాస తీర్మానం నేడు శాసనసభలో వోటమి పొందింది- శ్రీడి.పి.మిశ్రా నాయకత్వాన్నగల మంత్రివర్గంపట్ల అవిశ్వాసం తెలిపుచ్చిన తీర్మానంపై గత రెండు రోజుల నుండి జరిగి చర్చఅనంతరం అనుకూలముగా 78 వోట్లు ప్రతికూలముగా 167 వోట్లు వచ్చాయి-

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేదీ: 5-4-66

దిగువ అంశముల చర్చించుటకుగాను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశమును రాయపహా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 14-4-66 గురువారం సా॥ 3-00 గంటలకు జరుపబడును.

1. లా. కౌంట్ & ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం:- మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన చట్టం 586 సెక్షన్ (28) (30) (31) (39) క్లాజుల ప్రకారం డాన్సుబైలాల గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం బైలాస్.
2. లా. కౌంట్ & ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్ కార్పొరేషన్ సమావేశములో ప్రకటించిన కార్డుల యిచ్చుటకు సంబంధించిన బైలాస్-చట్టం 588 (3) సెక్షన్ ప్రకారం తుదిఆమోదం బైలా నెం. 6 తీసివేయుటకు కోరబడినది.
3. లా. కౌంట్ & ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం బైలాస్- హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపల్ హద్దులలో వున్న స్థలములు, భవనముల హోర్డింగులు యిలా మానులచే నీటిట్ల నియామకము కలుగజేయు డాన్సు బైలాస్.
4. లా. కౌంట్ & ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌నే సంస్థలకు, అసోసియేషన్లకు సహాయాలు గ్రాంటులకు నిబంధనలు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం నిబంధనలుగురించి డాన్సు- నిబంధనలు ప్రచురించబడినది.
5. లా. కౌంట్ ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: మున్సిపల్ కార్పొరేషన్ నుండి సహాయాలు గ్రాంటుకై దరఖాస్తులేయు ప్రతి సంస్థ తేది అసోసియేషన్‌కు తప్పనిసరి రిజిస్ట్రేషన్ కొరకు కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.
6. లా. కౌంట్, ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 521 సెక్షన్‌లో పేర్కొన్న అవసరములకు ఉపయోగించే పరిసరముల కంటోల్ మరియు పర్యవేక్షణకై తీర్మానము డాన్సు బైలాస్.
7. లా. కౌంట్, ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బైలాస్ ప్రయివేటు మార్కెట్ల ప్రమాణం, కంటోలుకు సంబంధించిన డాన్సు బైలాస్- తుదిఆమోదం కోరబడినది.
8. లా. కౌంట్ ఎడ్యుకేషన్ కమిటి తీర్మానం: హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1955 చట్టం (హైదరాబాద్ 55 చట్టం II) బైలాస్- కార్పొరేషన్ మరియు స్టాండింగ్ కమిటి చర్యలకు సంబంధించిన డాన్సు బైలాస్.

కార్యదర్శి

రేపే ఉ॥ 11-00 గంటలకు గొప్ప విడుదల

ప్రణయసన్నివేశాలు శ్రవణపేయ సంగీతజాలు మనోహర నృత్యాలతో 8 గంటలు వినోదాన్నిచ్చే చిత్రం

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

* సూరజ్ *

(టెక్నికలర్)

తా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, లలితాపవార్, జీవన్, ఆగ, జానీవాకర్,,

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్‌ఖుద్ మహల్ (పర్ కండిషన్లు), హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

మినర్వాలో మాత్రమే ఆటలవేళలలో అడ్వాన్సుగా మీ సీట్లు రిజర్వుచేసుకోండి

మరియు అశోక్ - నిజామాబాద్ — శ్రీవిజయ- వాన్నకొండ

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్